

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™

College for Practical Exposure

MEC / CEC
B.Com / BBA

Coming soon @ Ameerpet
Beside Sarathi Studios



CA. China Masthan T

www.corporatecommerce.in

94188 66666



సంపుటి : 23 | సంచిక : 303 | ది. 31-1-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# టీటీడీ తరహాలో యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు

**● గుట్ట పవిత్రత కాపాడేలా చర్యలు... ● భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విధివిధానాల రూపకల్పన ● ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,జనవరి 30 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) తరహాలోనే యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటు కు వేగంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను సీఎం సూచించారు. యాదగిరిగుట్ట బోర్డు నియామకపు నిబంధనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. తిరుమలలో మాదిరే యాదగిరిగుట్ట ఆలయం సమీపంలో రాజకీయాలకు తావులేకుండా చూడాలని, ఆలయ పవిత్రత కు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. ధర్మకర్తల మండలి నియామకంతో పాటు ఆలయం తరఫున చేపట్టాల్సిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్పులు సూచించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాగబాబుకు బ్రేక్...!

**మంత్రి పదవికి నో చెప్పిన చంద్రబాబు.. డిఫెన్స్‌లో పవన్**




**విజయవాడ,జనవరి 30 (వార్తాప్రభ) :** మెగా బ్రదర్ నాగబాబు విషయంలో ప్లాన్ మారుతోందా? ఆయన పదవి విషయంలో సరికొత్తగా ఆలోచిస్తున్నారా? రూటు మార్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొద్ది రోజుల కిందట నాగబాబును ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నెలలు గడుస్తున్నా.. దానికి సంబంధించి సన్నాహాలు జరగడం లేదు. ఎలా మంత్రి పదవి ఇస్తారో ఇంతవరకు బయటపడటం లేదు. కనీసం దానిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అయితే ఇప్పుడు నాగబాబు విషయంలో అనూహ్యంగా నిర్ణయం మార్చినట్లు తెలుస్తోంది. నాగబాబుకు మంత్రి పదవి కాకుండా మరో పదవి ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే ఈ నిర్ణయాన్ని మార్పు చేసుకున్నట్లు తెలుస్తోంది.

**కూటమి సమన్వయానికి కృషి..:** జనసేనతో పాటు కూటమి సమన్వయానికి నాగబాబు ఎంతో కృషి చేశారు. కూటమి తరుపున ప్రచారం కూడా చేశారు. వాస్తవానికి ఆయన అనకాపల్లి ఎంపీ స్థానాన్ని ఆశించారు. పొత్తులో తప్పకుండా దక్కుతుందని భావించారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అయితే ఆ సీటు బిజెపికి కేటాయించడంతో నాగబాబు త్యాగం చేయాల్సి వచ్చింది. ఎన్నికల్లో ఎక్కడ కూడా ఆయన పోటీ చేయలేదు. దీంతో కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే నాగబాబుకు పదవి ఖాయమని ప్రచారం నడిచింది. టీటీడీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి అప్పగిస్తారని అప్పట్లో టాక్ నడిచింది. అటు నామినేటెడ్ పోస్టుల జాబితాలను సైతం ప్రకటించారు. మొన్నటికి మొన్న మూడు రాజ్యసభ పదవులను సైతం భర్తీ చేశారు. ఆ సమయంలో సైతం చివరి వరకు నాగబాబు పేరు వినిపించింది. ఆయనకు చాన్స్ దక్కకపోవ డంతో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటా మని ప్రకటించారు. ఇది జరిగి నెలలు దాటుతున్న ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు.

**సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ..:** ప్రస్తుతం విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభకు ఖాళీ అయింది. ఈ పదవికి సంబంధించి ఉప ఎన్నికకు ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ తరుణంలో ఆ పదవికి నాగబాబుకు ఎంపిక చేస్తారని టాక్ ప్రారంభం అయింది. దానికి కారణాలు లేకపోలేదు. నాగబాబును ఏపీ క్యాబినెట్ లోకి తీసుకోవడం పవన్ కళ్యాణ్ తో పాటు చంద్రబాబుకు సులువే. కానీ నాగబాబును తీసుకోవడంతో క్యాబినెట్లో అన్నదమ్ములకు చోటు ఇచ్చినట్టు అవుతుంది. అయితే అది జనసేనకు మైనస్ చేస్తుందన్నది పవన్ ఆలోచన. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ప్రకటించగానే చాలా రకాలుగా విమర్శలు వచ్చాయి. అయితే ఇవేవీ పట్టించు కోకుండా నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఒక నిర్ణయానికి కూడా వచ్చారు. అయితే అనూహ్యంగా విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభ పదవి ఖాళీ అయింది. అందుకే ఇప్పుడు చంద్రబాబుతో పాటు పవన్ మనసు మార్చుకున్నట్లు సమాచారం.

**మూడున్నర ఏళ్ల పాటు ఎంపీగా..:** మరో మూడున్నర ఏళ్ల పాటు విజయసాయిరెడ్డి పదవి ఉంది. అంటే ఆ పదవిని తీసుకుంటే నాగబాబు మూడున్నర ఏళ్ల పాటు ఎంపీగా కొనసాగవచ్చు. ఇప్పటికే ఈ పదవి కోసం కూటమిలో చాలామంది ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. చివరకు చంద్రబాబుతో పాటు పవన్ నాగబాబుకు అవకాశం ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పైగా జనసేన తరఫున జాతీయ రాజకీయాల్లో నాగబాబుకు బాధ్యతలు అప్పగించ వచ్చని పవన్ ఆలోచన చేస్తున్నారట. మొత్తానికైతే నాగబాబు రాష్ట్ర మంత్రి అవుతారని అంతా భావించారు. కానీ ఆయన ఎంపీగా మరి పెద్దల సభలో అడుగు పెట్టాలని ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అటు రాజకీయ పరిస్థితుల సైతం అలానే ఉండడంతో.. దానికి జై కొట్టారు చంద్రబాబు, పవన్. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు




**అమరావతి,జనవరి 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను సవరించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయా ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీల విలువల పెంపు లేదా తగ్గింపునకు అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కొన్ని చోట్ల రద్దీ నెలకొంది. కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. అయితే గత వైసీపీ ప్రభుత్వం విలువలను భారీగా పెంచిందని భావించిన ఏపీ ప్రభుత్వం, వీటిని సవరించాలని నిర్ణయించింది.

## ఆ సీట్లు మావే, బీజేపీ కొత్త పేచీ

# టీడీపీ-జనసేనకు జలక్..?



**అమరావతి,జనవరి 30 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారు తున్నాయి. వైసీపీ లక్ష్యంగా కూటమి నేతలు వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో బీజేపీ ఏపీలో ఎదిగేందుకు కొత్త ప్రణాళి కలతో ముందుకు వెళ్తోంది. చేరికల విషయంలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రాష్ట్ర స్థాయిలో చేరికల సంఖ్య పెరగాలని పార్టీ నేతలకు నిర్దేశించారు. అదే సమయంలో వైసీపీ నుంచి వచ్చే నేతల జాయినింగ్స్ పై బీజేపీ నాయకత్వం కూటమిలోని మిత్రపక్షాలకు స్పష్టత ఇచ్చింది. ఇప్పుడు ఇదే కూటమిలో ఆసక్తి కర సమీకరణాలకు కారణం అవుతోంది.

**బీజేపీ తాజా నిర్ణయం..** ఏపీలో కూటమి గా కొనసాగుతూనే మూడు పార్టీలు తమ భవిష్యత్ బలోపేతం కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానంగా బీజేపీ తమ పార్టీ ఏపీలో బలం పెంచుకునేందుకు ఇదే సరైన సమయం గా భావిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర నాయకత్వానికి మార్గనిర్దేశం చేస్తోంది. పార్టీలో చేరికల పైనా క్లారిటీ ఇచ్చేసింది. వైసీపీ నుంచి వచ్చే వారు బీజేపీలో చేరేందుకు ముందుకు వస్తే ఆహ్వానించాల ని నిర్ణయించింది. అదే సమయంలో కూటమిలోని మిగిలిన పార్టీల్లో చేరికల పైనా అభ్యంతరాలు చెప్పవద్దని స్పష్టం చేసింది. దీని పైన టీడీపీ, జనసేనకు అభ్యంతరం లేకపోయినా.. మరో నిర్ణయం మాత్రం అంతు చిక్కటం లేదు.

**ఆ స్థానాలు మావే..** వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు కొందరితో కూటమి పార్టీలు టచ్ లో ఉన్నాయి. ఇప్పటికే వైసీపీ నుంచి మోపిదేవి, ఆర్ క్రిష్ణయ్య, బీదా మస్తాన రావు రాజీనామా చేయ గా.. ఆ స్థానాలు భర్తీ చేసారు. ఆ ముగ్గురూ కూటమి పార్టీల్లో చేరారు. కాగా, మూడు పార్టీలకు తొలుత ఒక్కో సీటు చొప్పున చర్చలు జరిగినా.. చివరకు పవన్ పార్టీకి సీటు లేకుండా టీడీపీకి రెండు, బీజేపీ ఒక సీటు దక్కేలా నిర్ణయం అమలైంది. తాజాగా సాయిరెడ్డి రాజ్యసభకు చేసిన రాజీనామా ఆమోదం పొందింది. "చంద్రబాబు పవన్ సోదరుడు నాగబాబు" కు కేటాయించాలని అనుకున్న ఈ సీటు బీజేపీ తమ ఖాతాలో వేసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు టీడీపీ, జనసేనకు స్పష్టత ఇచ్చింది. అదే విధంగా వైసీపీ రాజ్యసభ సభ్యుల్లో తాము టచ్ లో ఉన్న నేతల రాజీనామా చేస్తే ఆ స్థానాలు తమ పార్టీకే దక్కుతాయని క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం.

**తేల్చి చెప్పిన బీజేపీ..** వైసీపీ నుంచి త్వరలో మరో ఇద్దరు.. చర్చలు ఫలిస్తే ముగ్గురు రాజ్యసభ సభ్యులు పార్టీ మారేలా ఢిల్లీ కేంద్రంగా మంత్రాంగం సాగుతోంది. ఈ ముగ్గురు సభ్యులను తమ పార్టీలోనే చేర్చుకునేలా బీజేపీ నాయకత్వం పావులు కదుపుతోంది. లోక్ సభలో టీడీపీ సభ్యుల మద్దతు ఎన్డీఏకు కీలకంగా ఉండటంతో.. రాజ్యసభలో మాత్రం తమ బలం పెంచుకోవాలని బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్సీ స్థానాల్లో తాము ఒత్తిడి చేయబోమని.. రాజ్యసభ సీట్లలో మాత్రం రాజీ లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. దీంతో, వైసీపీకి తమ నేతలు టీడీపీ –జనసేనలోకి కాకుండా బీజేపీలోకి వెళ్లటం ఆ పార్టీకి ఎంతో కొంత కలిసొచ్చే అంశంగా విశ్లేషణలు మొదలయ్యాయి.

## అమల్లోకి ఎన్నికల కోడ్..?

# కొత్త పథకాలకు బ్రేక్..!



**హైదరాబాద్,జనవరి 30 (వార్తాప్రభ) :** తెలంగాణలో రేవంత్ సర్కార్ కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. జనవరి 26న వీటిని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇందులో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాలు ఉన్నాయి. అయితే ప్రారంభించిన నాలుగు రోజులకే వీటికి బ్రేక్ పడింది. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నిబంధనల ప్రకారం పథకాలను నిలిపివేయాల్సి ఉంటుందని ఎన్నికలక కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని తెలిసే తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కోడ్ వంకతో ఇప్పుడు వాటిని పక్కన పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ఏడాదంతా వరుసగా ఎన్నికలు ఉండడంతో పథకాలు అమలు ఇప్పట్లో అమలయ్యే అవకాశం లేదన్న చర్చ కూడా జరుగుతోంది. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రైతులకు యాసంగి పంటలకు అందిస్తామన్న పెట్టుబడి సాయం రైతుభరోసా డబ్బులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటికే వరినాట్లు పూర్తయ్యాయి. అయినా పెట్టుబడి అందలేదు. గత యాసంగి, వానాకాలం పాత పద్ధతిలోనే రైతుబంధు అందించింది. ఈ యాసంగి నుంచి రూ.6 వేల చొప్పును పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించింది. కానీ, ఇప్పుడు ఎన్నికల కోడ్‌రావడంతో రైతు భరోసాను కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పథకం ప్రారంభించిన మూడు రోజులు గడిచినా.. కొంత మంది ఖాతాల్లోనే డబ్బులు జమయ్యాయి. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలిపింది. ఎన్నికల సమయంలోనే హామీ ఇచ్చింది. అయితే 14 నెలలుగా పథకం అమలు కాలేదు. దీంతో పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. సర్వేలు, గ్రామసభలు నిర్వహించి ఎట్టకేలకు జనవరి 26న పథకం ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పుడు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిధులు విడుదల ఏయలేని పరిస్థితి. దీంతో ఇదిరమ్మ ఇళ్లకు మరోసారి బ్రేక్ పడింది. ఈ ఏడాది కూడా మోక్షం కలుగకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ పరిస్థితి కూడా ఇంతే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆగిపోయిన పథకాలు ఈఏడాదిలో తిరిగి ప్రారంభించే పరిస్థితి లేదు. ప్రస్తుతం అమలులోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మార్చి మొదటి వారంలో ముగుస్తుంది. ఆ తర్వాత మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు మున్సిపల్, జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఏడాదంతా కోడ్‌తోనే గడిచిపోయే అవకాశం ఉంది. దీంతో ఈ ఏడాది కొత్త పథకాలు అమలయ్యే అవకాశం కనిపించడం లేదు.

# ల్యాండ్ గ్యాబ్రర్ లేడీ డాన్ గుర్రం విజయలక్ష్మి అరెస్ట్

**● అమెరికా పారిపోతుండగా శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు ● ప్రభుత్వ స్థలంలో విల్లాలు నిర్మించి అమాయక ప్రజలకు విక్రయించిన లేడీ డాన్ విజయలక్ష్మి**



గుర్రం విజయలక్ష్మి ని అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు



ఇల్లాలు కూల్చడంతో బోరుణ వినిపిస్తున్న బాధితులు

**దుండిగల్,జనవరి 30 (వార్తాప్రభ) :** ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టి అమాయకులకు విక్రయించిన లేడీ డాన్ గుర్రం విజయలక్ష్మిని గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే దుండిగల్ మండల్ మల్లంపేట్ సర్వే నంబర్ 170/1 లో 170/5 అధిక సర్వేనెంబర్ని చూపుతూ దాదాపు 2946.07 చదరపు గజాల ప్రభుత్వ భూమిలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ కన్స్ట్రక్షన్ పేరుతో 17 విల్లాలు నిర్మించి అమాయకులకు విక్రయించింది లేడీ డాన్ గుర్రం విజయలక్ష్మి అది ప్రభుత్వ భూమి కావడంతో గత సంవత్సరం 2024 మార్చి నెలలో రెవెన్యూ అధికారులు విల్లాలను జెసిబి సహాయంతో కూల్చివేశారు. బాధితులు కాస్త లబోదిబ్బుమంటూ పోలీసులను ఆశ్రయించారు. తాము మోస పోయామని తెలిసి గుర్రం విజయలక్ష్మిపై వారు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం విజయలక్ష్మి అమెరికా పారిపోవడానికి శంషాబాద్ విమానాశ్రయంలో ఉండగా పక్కా సమాచారంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.

**గుర్రం విజయలక్ష్మి పై పీడియాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించాలి బాధితుల డిమాండ్...** తమను మోసం చేసి ప్రభుత్వ భూమిలో విల్లాలని నిర్మించి కోట్లాది రూపాయలు దండుకొని తమకు విక్రయించిన గుర్రం విజయలక్ష్మి పై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకి పంపించాలని బాధితులు పోలీసులను కోరారు. తాము ఎంతో కష్టపడి సంపాదించుకున్న డబ్బులను మోసపోయి విజయలక్ష్మి చేతిలో పెట్టామని బోరున విలపించారు బాధితులు. కష్టపడి పైసా పైసా కూడ పెట్టుకున్న డబ్బులను ఇలా గుడ్డిగా నమ్మి ఆమెకు ధారపోసి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా ప్రభుత్వం చొరవ చూపించి ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

**లక్ష్మి శ్రీనివాస్ కన్స్ట్రక్షన్ అదినేత గుర్రం విజయలక్ష్మి ని అరెస్ట్ చేయడం సామాన్యుల విజయం : పీసరి కృష్ణారెడ్డి..**



గత ఐదు సంవత్సరాల నుండి మల్లంపేట్ సర్వే నెంబర్ 170/1 ప్రభుత్వ భూములలో చెరువులు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములు, చెరువులు కాపాడాలని బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు మండల్ ఆఫీస్ లో మున్సిపల్ ఆఫీస్ లో ఈ యొక్క నిర్మాణ సంస్థ పై ఇతర వాటిపై పిర్యాదులు చేయడం జరిగిందని నిర్మాణ స్థలంలో ధర్నాలు, మీడియా సమావేశం కూడా చేయడం జరిగిందని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అన్నారు. ఇలాంటి విషయం లో ప్రధానంగా అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన నాటి అధికార పార్టీ నాయకులకు తలొంచి ఇలాంటి గాతుకాలు జరిగాయని, దీనివల్ల ప్రభుత్వం, ప్రజలు తీవ్రంగా నష్ట పోవడం జరుగుతుందని, అరెస్టు చేసిన బిల్డర్ గుర్రం విజయలక్ష్మి ని రిమాండ్ కు తరలించి బాధితులకు న్యాయం చేయాలని దీని వెనక ఎవరున్నారనే దానిపై కూపి లాగి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బల్దియా వార్షిక బడ్జెట్ రూ. 8,440 కోట్లకు కౌన్సిల్ ఆమోదం

**● ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**





**హైదరాబాద్,జనవరి 30 (వార్తాప్రభ) :** నగర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోకార్పొరేషన్ 10వ సాధారణ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో ముందుగా దివంగత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకు ముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్‌ఎంసీ అంచనా బడ్జెట్ రూ.8,440 కోట్లకు ఆమోదించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.8,118 కోట్లతో రివైజ్డ్ బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. సభ ప్రారంభానికి ముందు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ జీహెచ్‌ఎంసీలో చేపట్టే మౌలిక సదుపాయాల అభివృద్ధికి, సంక్షేమానికి నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తూ బల్దియా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రస్తావించారు. నగర ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. నగర సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో అధికారులకుప్రజాప్రతినిధులు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ... నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నగర అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించాలని కోరారు. ప్రధానంగా శానిటేషన్ నిర్వహణ, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, నగర శివారు ప్రాంతాల అభివృద్ధి పై చర్యలు తీసుకోవాలని, జీహెచ్‌ఎంసీ కి అధిక ఆదాయ వనరులు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్లు కోరారు. నగరంలోని పలు కార్పొరేట్ పాఠశాలలు ట్యాక్స్ కట్టడంలేదని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి ట్యాక్స్ రికవరీ చేయాలని సూచించారు. క్షేత్ర పరిధిలో పనులు జరిగేలా అధికారుల సేవలను వినియోగించాలని కోరారు. క్రీడా ప్రాంగణాలు/ మైదానాల అభివృద్ధి, పార్కులలో మౌలిక వసతులను కల్పించాలని కోరారు.

# మహాత్మునికి ఘన నివాళి



రాజాం,జనవరి 30 (వార్తాప్రభ) : మహాత్మునికి ఘన నివాళి జాతిపిత మహాత్మా గాంధీ కి మానవత సభ్యులు ఘన నివాళి అర్పించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి , మౌనం పాటించారు, ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పి నాగయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాట ఫలితమే స్వేచ్ఛా జీవితాన్ని పొందుతున్నామని అన్నారు. ఆయన అడుగుజాడల్లో, శాంతి మార్గాన్ని ఎంచుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు బీవీ అచ్యుత్ కుమార్, ఉల్లాకుల నీలకంటేశ్వర్ యాదవ్, సలహాదారులు మక్కా అప్పలనాయుడు, శాసపు సత్యనారాయణ,పిడుగు సూర్యారావు, బివర శంకర్రావు ఉపాధ్యక్షులు గట్టి పాపారావు, కోశాధికారి దామెర సీతా రమేష్, మానవత సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు పట్ల అవగాహనా ర్యాలీ..



కాకినాడ,జనవరి 30 (వార్తాప్రభ) : జనవరి 1వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు "రోడ్డు భద్రత మాసోత్సవా లలో" భాగముగా గురువారం జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మే రకు కాకినాడ ఎస్డీపీవో,ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ట్రాఫిక్-2 ఇన్స్పెక్టర్ డి. రామారావు, ట్రాఫిక్ SIs, సుంకరపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థిని, విద్యార్థులతో కాకినాడ టౌన్ హాల్ నుండి జిలాని సెంటర్ వరకు హెల్మెట్ వాడకం పైన, రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశంతో, ట్రాఫిక్ నియమ నిబంధనల పైన అవగాహన కార్యక్రమము నిర్వహించినారు.ట్రాఫిక్ రూరల్స్ పై అవగాహనలో భాగంగా హెల్మెట్ ధరించండి - ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని నినాదాలతో ర్యాలీ నిర్వహించినారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్క సభ్యులు అందరు విధిగా హెల్మెట్ ధరించి వాహనము నడపాలని, ప్లకార్డ్ పట్టుకుని వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించిన వాహన దారులతో, హెల్మెట్ ధరించని వాహనదారులకు, హెల్మెట్ ధరించుట వలన ఉపయోగాలను తెలియజేయడంతో, హెల్మెట్ ధరించని వాహనదారులను హర్షధ్వానాలతో అభినందనలు తెలియజేసినారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు గులాబీలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. తదుపరి ర్యాలీ నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులను ప్రజలు దారి పడుగున షేక్ హ్యాండ్స్ తో అభినందించారు.

# విద్యా బాల మందిర్ లో గాంధీ వర్ధంతి నివాళులు



అమలాపురం,జనవరి 30 (వార్తాప్రభ) : డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ మహాత్మా గాంధీజీ 77 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ అమరాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడు తూ అహింస అనే ఆయుధంతో సూర్యుడ స్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలా డించి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహోన్నతుడు గాంధీజీ.దేశానికి స్వాతంత్ర్య ఫలాలను అందించిన మహనీయుల త్యాగాలు స్మరించుకుందాం.ఈరోజు మహనీయులు సంస్మరణ దినోత్సవం. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం విద్యా కమిటీ చైర్మన్ రామోజు పూర్ణచంద్ర శేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్ని గాంధీజీకి నివాళులర్పించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో గాంధీజీకి ఘన నివాళి



కాకినాడ,జనవరి 30 (వార్తాప్రభ) : ఆదిత్య డిగ్రీ కళాశాలలో గాంధీజీ 77వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. శాంతి సత్యాగ్రహం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మిన అహింసావాది గాంధీ. భారతీయులకే కాక యావత్ ప్రపంచానికి తన జీవితం ద్వారా సందేశాన్ని ఇచ్చిన మార్గదర్శి గాంధీ మహాత్మునికి ఆదిత్య డిగ్రీ కళాశాలలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఎందరినో ఉత్తేజపరిచిన మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అర్థం చేసుకుని యువత సన్మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్ లో రహదారి భద్రతపై గోడపత్రిక ఆవిష్కరణ



కాకినాడ,జనవరి 30 (వార్తాప్రభ) : మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ నందు కాకినాడ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత అన్న అంశం పైన బాధిత కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ కమిషనర్ శ్రీధర్, మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శుభాకర రావు, రవాణా శాఖ వైద్యులు డా. పద్మావతి, డా జయ ప్రకాష్, మెడికల్ సూపరింటెండెంట్ డా గౌతమ్ రామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న కృష్ణా పాల సంఘం



పెడన,జనవరి 30 (వార్తాప్రభ) : అరవై సంవత్సరాల క్రితం ఏర్పడిన కృష్ణా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం వజ్రోత్సవ వేడుకలను జరుపుకుంటుంది. ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అంచలంచెలుగా ఎదుగుతూ రైతులకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం నాడు కవుతరం సంఘమును కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాలకవర్గ సభ్యులు సందర్శించారు. ఈ సొసైటీని 1965 సంవత్సరంలో 15 మంది పాల ఉత్పత్తిదారులతో స్థాపించారు. రోజుకు 58 లీటర్ల పాలతో ప్రారంభించబడి దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతము 236 మంది పాల ఉత్పత్తిదారులతో 662 లీటర్లు పాలు సేకరిస్తూ అభివృద్ధి బాటలో నడుస్తుంది. సొసైటీ ప్రారంభించినప్పుడు లీటరు కు ధర సుమారుగా 40 పైసలు ఉండేది. ప్రస్తుతము బోనసులతో కలిపి గేదె పాలకు 62 రూపాయలు ఆవుపాలు బోనసులతో కలిపి 41 రూపాయలు చెల్లిస్తున్నారు. ఈ సందర్భంగా గత 60 సంవత్సరములుగా సంఘమునకు పాలు పోస్తూ కృష్ణా మిల్క్ యూనియన్ తో మమేకమైన కుటుంబ సభ్యులను చైర్మన్ శాలువాతో సత్కరించారు. యూనియన్ పాడి రైతులకు అందించే ధర వ్యత్యాసం కళ్యాణమస్తు,క్షీరభంధు ప్రతిభా ఆక్సిడెంట్ కేర్ ట్రస్ట్ పథకాల గురించి పాడి పశువులకు అందించే పశు భీమా డీ వార్మింగ్ పశు దాణా కాల్షియం మినరల్ మిక్సర్ వాడటం వలన కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు తెలియజేశారు. యూనియన్ వారు అందించే సెమెన్ ద్వారా పుట్టిన దూడలు మాత్రమే భవిష్యత్ లో ఎక్కువ పాల చార గలిగిన పశువులు గా రైతులకి అధిక లాభాలు ఆర్జించగలవని తెలిపారు. ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు సంఘ అధ్యక్షులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు జిల్లా పాలకవర్గ సభ్యులు పెడన జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ ట్రస్ట్ బోర్డుసభ్యులు కాగిత జయరాం ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకూరి వెంకటేశ్వరరావు గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సూపర్ వైజర్ పెయ్యేటి బసవరాజ కుమార్ వేతన కార్యదర్శి జాస్తి రామకృష్ణ పాలక వర్గ సభ్యులు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన...

● బంటుమిల్లి జడ్పీ హై స్కూల్ పీహెచ్ సి ఆకస్మిక తనిఖీ ● మల్లీశ్వరంలో రీ సర్వే పరిశీలన.





పెడన,జనవరి 30 (వార్తాప్రభ) : విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరిచి, కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పెడన నియోజవర్గం బంటుమిల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విస్తృతంగా పర్యటించారు. ముందుగా బంటుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల తో కలిసి భుజించి నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు అందించాలని, నాణ్యత ప్రమాణాలతో ఆహార పదార్థాలు ఉండాలన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన రికార్డులో నమోదు చేయాలన్నారు. ప్రాథమిక విద్యతోనే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆ దిశగా కూడికలు తీసివేతలు గుణింతాలు, ఎక్కాలపై ఆసక్తి కలిగించేలా బోధన ఉండాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి సబ్జెక్టులో పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. తమ సొంత పిల్లల వలె విద్యార్థులను చూడాలని కలెక్టర్ డీ.కే బాలాజీ ఉపాధ్యాయులకు సూచించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..** బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవుట్ పేష ంట్ ( ఓపి) రిజిస్టర్ను పరిశీలించి ఎంత మంది వైద్య సేవలు పొందుతున్నారని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న మందులను, రికార్డులను పరిశీలించి గడువు తీరిన మందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. డ్యూటీ ప్రకారం వైద్యాధికారులు విధులలో ఉండాలన్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు.

**మల్లేశ్వరం గ్రామంలో రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్..** మల్లేశ్వరం గ్రామంలో రెవెన్యూ, సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న రీ సర్వే పనులను జిల్లా డీకే బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్య లు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని దీనిలో భాగంగా ఇప్పటికే రీసర్వేపై మూడు డివిజన్లో అధి కారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రెవెన్యూ సమస్య లేని గ్రామాలుగా తీర్చిదిద్దటంలో భాగంగా రైతుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో రీ సర్వే నిర్వహిస్తున్నమన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఎటువంటి భూ వివాదాలకు తావు ఉండదన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహించి ఖచ్చితమైన కొలతలతో తప్పులు లేని భూ రికార్డులను రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పర్యటనలో కలెక్టర్ తో పాటు జిల్లా సర్వే అధికారి శ్రీమతి జోషిలా బంటుమిల్లి తహశీల్దార్ ( ఇంచార్జ్ ) పూర్ణచంద్రరావు ఎంపీడీవో( ఇంచార్జ్ ) శైలజ కుమారి తదితరులు పాల్గొన్నారు

# పెడన ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో జాతిపిత వర్ధంతి



పెడన,జనవరి 30 (వార్తాప్రభ) : జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ శాంతి మార్గంలో ఉద్యమాలు చేస్తూ ఏదైనా సాధించవచ్చు అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మ గాంధీ అని భారతదేశ ప్రజలందరూ మహాత్మ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిట్టూరి పశు పతినాథ్ బాబు కార్యదర్శి జవాజి నాగు సభ్యులు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాపుజీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం

● ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్



తిరుపతి,జనవరి 30 (వార్తాప్రభ) : అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలో పయనించి రాష్ట్రం తద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదామని అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారము బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతకు బాపూజీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులు బాపూజీ గురించి చిన్న నాటక ప్రదర్శన కూడా చేశారు, ఈ నాటక ప్రదర్శన అందర్నీ ఆకట్టుకునే విధంగా వైద్య విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల అనాటమీ విభాగాధిపతి డాక్టర్ తెరిసా రాణి, డాక్టర్ మెహెర్, డాక్టర్ జగదీష్, డాక్టర్ మణికంఠ, డాక్టర్ వసీమ అక్రమ్, ఎన్ ఎస్ ఎస్. కోఆర్డినేటర్, యూజీ వైద్య విద్యార్థులు, వైద్య కళాశాల సిబ్బంది, హిందుస్థాన్ స్కౌట్స్ మరియు గైడ్స్ కోఆర్డినేటర్ దేవేంద్ర వర్మ, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ రాయబారితో శ్రీసిటీ ఎండీ సమావేశం



తిరుపతి ,జనవరి 30 (వార్తాప్రభ) : జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహషి ఆహ్వానం మేరకు, భారత్ లోని జపాన్ రాయబారి ఒనో కెయిచి గౌరవార్థం చెన్నైలో నిర్వహించిన స్వాగత కార్యక్రమానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హాజరయ్యారు. గత నవంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారిగా చెన్నై పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా రాయబారిని సత్కరించిన డా. సన్నారెడ్డి, జపనీస్ సంస్థలకు భారతదేశంలో రెండవ అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా ఆవిర్భవించిన శ్రీసిటీ గురించి ఆయనకు వివరించారు. అనేక జపనీస్ కంపెనీలకు నిలయంగా మారుతున్న శ్రీసిటీలోని సుస్థిర పర్యావరణ వ్యవస్థను ప్రధానంగా ఆయన దృష్టికి తెచ్చారు. శ్రీసిటీ అభివృద్ధి, వ్యాపార అవకాశాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చలు జరిపేందుకు రాయబారి ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. టోక్యోలో ఇటీవల ముగిసిన ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్పో 2025లో శ్రీసిటీ పాల్గొని, పారిశ్రామిక ప్రయోజనాల ప్రదర్శన మరియు ప్రపంచ పెట్టుబడిదారుల చర్చలతో బలంగా తన ఉనికిని చాటుకున్న తీరును డాక్టర్ సన్నారెడ్డి ఆయనకు వివరించారు. జపనీస్ తయారీదారులు తమ ప్రధాన వ్యాపార గమ్య స్థానంగా శ్రీసిటీని ఎంపిక చేసుకునేందుకు ఈ ఆటో ఎక్స్పో తమకు ఓ అద్భుత వేదికగా ఆయన పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి :డీఆర్వో వెంకట్రావు



కాకినాడ,జనవరి 30 (వార్తాప్రభ) : జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై గురువారం కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యు అధికారి జె.వెంకటరావు..రెవెన్యూ,విద్యా,వైద్య ఆరోగ్యం,పోలీసు, విద్యుత్,ఏపీఎస్ఆర్టీసీ, తపాలా ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఫిబ్రవరి 05నుంచి 19 వరకు ప్రయోగ పరీక్షలు,మార్చి 01 నుంచి 20 వరకు థీరీ పరీక్షలు జరగనున్నాయని ఈ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.కాకినాడ జిల్లాలో ప్రయోగ పరీక్షలకు 89,పబ్లిక్ పరీక్షల నిమిత్తం 56 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ పరీక్షలు అన్ని సక్రమంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో సూచించారు.పరీక్షా సమయంలో నిరంతరాయముగా విద్యుత్ సరఫరా చేయవలిసిందిగా విద్యుత్ శాఖను ఆదేశించారు. ప్రశ్నాపత్రాల తరలింపులో తగిన ఎస్కార్ట్లు, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ సూచించారు. విద్యార్థుల సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసి పరీక్షా కేంద్రాలు దృష్టిలో ఉంచుకుని ఆయా రూట్లలో తగినన్ని బస్సులను కేటాయించాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణలో అవసరమైన ఇన్విజిలేటర్ల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జీజీకె.నూకరాజు, కాకినాడ జిల్లా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రత్యేక అధికారి కె.అప్పలరాజు, జిల్లా పోలీసు,విద్యా, పంచాయతీ,విద్యుత్, ఆర్టీసీ, తపాలా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఖాళీ అవుతున్న వైసిపి

● వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కౌన్సిలర్ ● పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే ● అభివృద్ధి కోసం కలిసి వచ్చేవారికి స్నేహహస్తం అందిస్తున్నాం ● ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

● మరికొంత మంది వైసిపి కౌన్సిలర్లు టిడిపిలో చేరే అవకాశం..!



నందిగామ,జనవరి 30 (వార్తాప్రభ) : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. నందిగామలో ఆ పార్టీ భారీ షాక్ తగిలింది. పట్టణ తెలుగుదేశం పార్టీ నేతల నేతృత్వంలో నందిగామ మున్సిపాలిటీ కి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ టీడీపీలో చేరారు.గురువారం నందిగామ పట్టణం కాకానీ నగర్ కార్యాలయంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో తెదేపాలో చేరారు. కార్యాలయంలో వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎన్నికల్లో ఓటమి నుంచి వైఎస్సార్సీపీ గుణపాఠం నేర్చుకోలేదని, ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారని తంగిరాల సౌమ్య ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి మూడో తేదీన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో మరికొంతమంది వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# పోస్టుమార్టం ఫలితం నిల్



విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో గ్రామపంచాయతీ పరిధిలోని కోనేరు నందు పోసిన చేపలు అనుమానాస్పదంగా చనిపోయి నీటిపై తేలటంతో చేపల యజమాని ఫిర్యాదుతో గ్రామపంచాయతీ ఈవో హరికృష్ణ 24వ తేదీన ల్యాబ్ టెస్టులకు పంపడం జరిగిందని చెప్పారు. గురువారం ఉదయం ల్యాబ్ రిపోర్టులు వచ్చాయని చనిపోయిన చేపల పోస్టుమార్టం రిపోర్టులలలో చెరువు నీరు కారణం కాదని వచ్చినట్లుగా ఎంపీడీవో చినరాట్నాలు మీడియా సమావేశంలో చెప్పారు. 25000 పరీక్షలకు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. నిజనిర్ధారణ కొరకు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. గ్రామ సర్పంచి సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో కూడా లేదని చేపల చెరువుల పాటదారులు ఇచ్చే సొమ్ముతోనే గ్రామ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్ కోటేశ్వర రావు పాల్గొన్నారు

# మండలానికి మౌలిక వసతులు కల్పించండి

● ఎంపీపీ పి యం వనజాక్షి రాజేష్



విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) : జిల్లా పరిషత్ జడ్పీ సమావేశంలో చైర్ పర్సన్ ఉప్పల హారిక కు విస్సన్నపేట ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ మండల ప్రజాపరిషత్ బిల్డింగు పున్న నిర్మాణం రోడ్ లు మౌలిక వస్తువుల గురించి వినతి పత్రం అందించారు. మండల ప్రజా పరిషత్ బిల్డింగు డిస్మ్యాండిల్ చేయాలని కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వేమిరెడ్డిపల్లి పుట్రెల రోడ్డు నిర్మాణం కావాలని నూతిపాడు ఎత్తిపోతల పథకం యుద్ధ ప్రాతిపదికన మోటర్లు మార్చాలని మండల ప్రజాపరిషత్ భవనంలో అటెండర్ ల కొరత ఉన్నదని ఖాళీలు ఫుల్ ఫిల్ చేయాలని కోరినట్లు చెప్పారు.

# జనవాణిలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ రూరల్,జనవరి 30 (వార్తాప్రభ) : జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 2వ రోజు జనవాణి కార్యక్రమంలో గురువారం ఉదయం నుంచి కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పంతం నానాజీ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకున్నారు. తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మాట్లం గ్రామ విద్యార్థులకు ఆర్ఎస్ఎస్ సంస్థ స్కూలు బ్యాగుల వితరణ



కృత్తివెన్ను,జనవరి 30 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండల బిజెపి నాయకులు మరియు ఆర్ఎస్ఎస్ సంస్థ సభ్యులు అయిన పాశం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాట్లం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామంలోని సర్కారు బడులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు రామాలయం గుడి ప్రాంగణంలో ఉచితంగా స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాశం శ్రీనివాసరావు మరియు మాట్లం గ్రామ పెద్దలుమాట్లాడుతూ విద్యార్థులు మరింత శ్రద్ధ వహించి చక్కగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా వెలుగొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆలయ కమిటీ వారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు,విద్యార్థినీ,విద్యార్థులకు ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.వాహనదారులందరూ హెల్మెట్,సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు.ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో హాజరయ్యారు. ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని అన్నారు.ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు.పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు.ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం మరియు జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్ మరియు పట్టణ సీఐలు కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్ మరియు జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొర్రూరు జనవరి 30 (వార్తా ప్రభ)** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.మహాత్మా గాంధీ దేశానికి అందించిన అసమానమైన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అహింసా మార్గంలో నడుచుకుంటూ భారత స్వాతంత్ర్య పోరాటాన్ని విజయవంతం చేసిన మహోన్నత నాయకుడిగా గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.గాంధీ సిద్ధాంతాలను అనుసరించడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన మార్పును తెచ్చుకోవచ్చు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గాంధీ ఆలోచనలు, సిద్ధాంతాలు మరింత అవసరమైనవని అన్నారు. ప్రజా జీవితంలో సత్యం, అహింస, నైతికత, సమానత్వం వంటి విలువలను పాటించాలి అని ఆమె పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టణ నాయకులు, సీనియర్ ,, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం సిపిఐ మండల అధ్యక్షునిగా గుగులోత్ కిషన్ ఎన్నిక

**- ఎంసీపిఐ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మోగిలి**



**దంతాలపల్లి జనవరి 30 (వార్తా ప్రభ)** మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ (ఎంసిపిఐ)దంతాలపల్లిమండల అధ్యక్షుడుగా గుగులోత్ కిషన్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు,భారత కమ్యూనిస్టు పార్టీ (ఎంసిపి ఐ)మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మోగిలి తెలియ జేశారు,ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ నాకు మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులు కామ్రేడ్ మోగిలి,బీచ్యనాయక్ మరియు జిల్లా కమిటీ కి ధన్యవాదాలు తెలియజేసారు,నాకు అప్పగించిన ఈ బాధ్యత ను ప్రజా సమస్యల పరిష్కారనికి కృషిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఖనిలో "కాల్ లోన్స్" కన్నింగ్!!

**● మహిళలే టార్గెటుగా బ్రోకర్ లోన్ల దందా ● సబ్జెక్టు తెలియక "ట్రాప్"లో పడుతున్న అవసరపు రుణ గ్రహీతలు ● ఓ అక్క, ఓ వదిన లోను తీసుకుంటావా అంటూ ఉచిత పబ్లిసిటీ ● రాజమండ్రి టూ రామగుండం స్వల్పకాలిక రుణాలు ● అడ్డగోలుగా లెక్కపత్రం లేకుండా వసూళ్ళ పర్వం ● వేధింపులు భరించలేకపోతున్న పేద బాధిత గృహిణులు ● "లా సింహం" జూలు విదిల్చితేనే సమస్య పరిష్కారం?**




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలో "కాల్ లోన్స్" కన్నింగ్ ఒకటొక్కటిగా బయటికి తెలియవస్తున్న విశ్వసనీయ సమాచారం. మహిళలే టార్గెటుగా బ్రోకర్ లోన్ల దందా గుట్టు సప్పుడుగా కొనసాగుతున్నది. సబ్జెక్టు తెలియక "ట్రాప్"లో పడుతున్న అవసరపు రుణ గ్రహీతలు తాము మోసపోయామనే విషయం తెలియక, ఓ అక్క, ఓ వదిన లోను తీసుకుంటావా అంటూ ఉచిత పబ్లిసిటీ సైతం చేయడం వారి అమాయకత్వానికి ఉదాహరణ. ఆ మాట పక్కన పెడితే... రాజమండ్రి టూ రామగుండం స్వల్పకాలిక రుణాలు పెద్ద మాఫియాగా మారినట్లు తెలియవస్తున్నది. మేము రాజమండ్రి నుండి వచ్చాము మా ఆఫీసు రాజమండ్రిలో ఉంటుంది అని చెప్పి మహిళలకు ఒక్కొక్కరికి 15, 25, 50వేల వరకు లోన్లు ఇస్తున్నారు. గ్రూపుకు పది నుంచి 15 మంది సభ్యులు ఉండాలని నియమ నిబంధనలు పెడుతున్నారు. పదిమంది గ్రూపు కలిగిన సభ్యులకు ఒక లక్ష యాభై వేలు, రెండు లక్షల 50 వేలు, ఐదు లక్షల వరకు వారి వారి అవసరాన్ని బట్టి ఇస్తున్నారు. 15 మంది గ్రూపు సభ్యులకు సైతం ఇలాగే స్వల్పకాలిక రుణాలను అందిస్తున్నారు. కొత్త గ్రూపును పరిచయం చేసినట్లయితే 500 రూపాయల కమీషన్ సైతం ఇస్తున్నారు. అప్పు తీసుకున్న తర్వాతనే అసలు కథ మొదలవుతుంది. 15వేలకు 25వేలు, 25 వేలకు 40వేలు, 50 వేలకు 80 వేల వరకు ముక్కు పిండి మరి వడ్డీ రూపంలో సొమ్ము వసూలు చేస్తున్నారు. ఒక నెల అటూ ఇటై కట్టని యెడల ఆ ఋణం చక్ర, బారు వడ్డీ రూపంలో మరింత ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. వారానికి ఒకసారి వచ్చి వసూలు చేసుకుని వెళ్తున్నారు. కొత్త గ్రూపులకు రుణాలు ఇస్తున్నారు. కంపెనీ పేరు గాని వసూలు చేసిన డబ్బులకు రిసిప్ట్ ఇవ్వడం గానీ చేయకుండా, ఎక్కడ దొరకకుండా అత్యంత పకడ్బందీగా వ్యవహార శైలి నిర్వహిస్తున్నారట. లెక్కపత్రం లేకుండా నిర్వహిస్తున్న దందా ఇప్పుడు రుణ గ్రహీతలైనటువంటి మహిళల పాలిట శాపంగా మారినది. నిజానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారే రుణాలు తీసుకుంటారు, కట్టలేని పరిస్థితుల్లో ఉన్న సమయంలో బౌన్సర్స్ లాంటి వ్యక్తులతో బెదిరింపులకు, వేధింపులకు గురి చేస్తున్నట్లు సమాచారం. అసభ్యకరంగా ప్రైవేటు (నైటీలలో, ట్రాక్ పాయింట్స్) ఉన్నప్పుడు ఫోటోలు తీసి వేధింపులకు గురి చేస్తున్నారట. ఇలా ఎక్కడినుండో వచ్చినవారు ఈ ప్రాంతంలో ఎక్కడ ఉంటున్నారు, ఏ లాడ్జీలలో బస చేస్తున్నారు, స్థానికంగా ఎవరు ఆశ్రయం ఇస్తున్నారు అనే అంశాలపై పోలీస్ నిఘా అవసరం తప్పనిసరి అయి ఉన్నది. మరి ఇలాంటి అక్రమ దందాను కొనసాగిస్తున్న కాల్ లోన్స్ కంపెనీ, కంపెనీ సభ్యులపై "లా సింహం" జూలు విదిల్చితేనే సమస్య పరిష్కారం అవుతుందనేది ప్రధాన డిమాండ్.

# "ఇంటర్మీడియట్"లో కొత్త పద్ధతులు వద్దు పాత పద్ధతులే ముద్దు!!

**● "ప్రాక్టికల్ ల్యాబ్"లో సీసీ కెమెరాలు అవసరమా? ● ప్రైవేట్ కళాశాలలపై ప్రభుత్వ అధికారుల హరాస్మెంట్ ● మనసున్న ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న విద్యాశాఖ అధికారులు ● నూతన ఒరవడి ఆర్థిక ఇబ్బందులను సృష్టించవద్దు ● విద్యా వ్యవస్థను భ్రష్టు ఎంతవరకు సబబు? ● విద్యార్థుల ఫోన్లకే ఇంటర్ హాల్ టికెట్లు అనాలోచిత చర్య ● "ప్రాక్టికల్స్, ఆన్యువల్ ఎగ్జామ్స్"కి సెంటర్లను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోము ● టీపిజేఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ నాగండ్ల రవికుమార్**




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)** ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో కొత్త పద్ధతులు వద్దు పాత పద్ధతులే ముద్దు అని తెలిపారు టీపిజేఎంఏ (తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ మేనేజ్మెంట్స్ అసోసియేషన్) ఉపాధ్యక్షులు డాక్టర్ నాగండ్ల రవికుమార్. ఈ మేరకు గురువారం గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపాధ్యక్షులు రవికుమార్ మాట్లాడారు. "ప్రాక్టికల్స్ ల్యాబ్"లో సీసీ కెమెరాలు అవసరమా అని ప్రశ్నించారు. ప్రైవేట్ కళాశాలలపై ప్రభుత్వ అధికారుల హరాస్మెంట్ కొనసాగుతున్నదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ఒరవడి పేరిట ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు ఆర్థిక ఇబ్బందులను సృష్టించవద్దు అని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు చరిత్రలోనే భ్రస్టు పట్టించే నిర్ణయాలను తీసుకోవడం కక్షపూరిత చర్యగా అభివర్ణించారు. విద్యార్థుల ఫోన్లకే ఇంటర్ హాల్ టికెట్లు అనాలోచిత చర్య అని అన్నారు. మనసున్న ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న విద్యాశాఖ అధికారులు తప్పకుండా ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నోడల్ అధికారుల, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారుల కార్యాలయాలను పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా రానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్స్, అన్యువల్ ఎగ్జామ్స్ కేంద్రాల కోసం తమ సెంటర్లను ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదని ఆ నిర్ణయాన్ని టిపిజేఎంఏ తీర్మానం చేసినదని ప్రభుత్వ అధికారులకు అల్టిమేటం తెలిపారు. అతి త్వరలోనే ప్రభుత్వ పెద్దలైన ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, గవర్నర్లను కలిసి తమ ఆవేదనను, డిమాండ్లను రాతపూర్వకంగా అందిస్తామని సమావేశంలో తన ఆవేదన వెళ్లగక్కారు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగండ్ల రవికుమార్.

# సింగరేణి కార్మికులకు క్యాంటీన్లో అవమానం!!

**● ఒకే కుటుంబం... ఒకే లక్ష్యం అంటే ఇదేనా? ● కార్మికులకు టీ చేయరు... ఆఫీసర్లకు బిర్యానీలు చేస్తారా? ● సిఎండి, మంత్రి ఆదేశాలు బేఖాతరు చేస్తున్న మేనేజర్ ● గని మేనేజర్, క్యాంటీన్ క్లర్కును సస్పెండ్ చేయాలి ● ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జనగామ శ్రీనివాస్ గౌడ్**




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి కార్మికులకు క్యాంటీన్లో అవమానం జరగడం పట్ల తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జనగామ శ్రీనివాస్ గౌడ్. ఈ మేరకు గురువారం ఓసిపి5 క్యాంటీన్లో కార్మికులకు అల్పాహారం, టీ, ఇతర తినుబండారాలు లేవు, ఇవ్వబడవు అంటూ ఉదయం ఫ్రీ షిఫ్ట్ (ఆరు, ఎనిమిది, తొమ్మిది గంటలకు) హాజరయ్యే కార్మికులను క్యాంటీన్ నుంచి క్యాంటీన్ సిబ్బందితో బయటకు నెట్టి వేసి తాళం వేయించిన క్యాంటీన్ క్లర్క్ వెంకటేష్ పై, అలాగే గని మేనేజర్ అనిల్ పై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ 2, 2ఏ, ఓపెన్ కాస్ట్ 5 గని కార్మికులు సంతకాలు చేసిన, ఆ సేకరించిన ఫిర్యాదు పత్రాలను గురువారం ఎలక్ట్రానిక్ మెయిల్ ద్వారా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, సింగరేణి సిఎండి బలరాం నాయక్, ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ లకు అందజేశారు. ఈ సంఘటనకు పూర్తిగా మద్దతు తెలిపిన ఐఎన్టియుసి నాయకులు శ్రీనివాస్ గౌడ్, బేబీ శ్రీనివాస్, అరగంటి కృష్ణ, రామస్వామి, కనకయ్య సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ..... ఒకే కుటుంబం... ఒకే లక్ష్యం... ఒకే గమ్యం... అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. కార్మికులకు టీ, టిఫిన్లు చేయరు... ఆఫీసర్లకు బిర్యానీలు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా కార్మికులకు క్యాంటీన్లో జరుగుతున్న అవమానాన్ని తట్టుకోలేకపోతున్నామని, కార్మికులు సైతం జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన ఓసిపి 5 సభలో మంత్రి శ్రీధర్ బాబు, పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే, సింగరేణి సిఎండి నాటి జనరల్ మేనేజరుకు క్యాంటీన్ ఆధునికరించడంతోపాటుగా, ఆహార పదార్థాల మెనూ పెంచాలని, నాణ్యమైన భోజనం తక్కువ రేట్ కి అందజేయాలి అని సూచించిన సిఎండి, మంత్రి ఆదేశాలు బేఖాతరు చేస్తున్న మేనేజరును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఒక తీరుగా, ఆఫీసర్లకు ఒక తీరుగా వ్యవహార శైలిని చేస్తున్న క్యాంటీన్ క్లర్కును సైతం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



# భవిత్ సేవలు అభినందనీయం



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు బాసటగా నిలుస్తూ వారిని ప్రేమతో ఆదరిస్తున్న భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కొనియాడారు. ప్రిన్సిపల్ సునీత జన్మదిన సందర్భంగా విద్యాధరపురంలోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను గురువారం ఆయన సందర్శించారు. ప్రిన్సిపల్ సునీత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. .ఎంతో ఓర్పుతోఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ లో శిక్షణనిస్తున్న భవిత్ సెంటర్ కు తమ వంతు సహకారం అందిస్తామని ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీయే కూటమినేతలు వెంపలి గౌరీ శంకర్, సమ్మెట రాజా నాయుడు, గడ్డిపాటి కిరణ్, చింతా సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

**జాతిపిత మహాత్మా గాంధీకి మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వాహక అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్తా**

## ఘనంగా నివాళులు అర్పించారు.



**జవహర్ నగర్, జనవరి,30:(వార్తా ప్రభ)** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నాచారం ఫైర్ విక్టర్ కాలనీ లో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వహక అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్తా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి బల్లి శ్రీధర్ గుప్తా, కాప్రా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు రేణిగుంట బాల మహేష్ గుప్తా, అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు అశోక్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పెద్ది మురళీకృష్ణ గుప్తా, అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షులు కంది బండ సతీష్ గుప్తా, పరమేష్, నాగేష్, మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు గాంధీ మహాత్ముడు మార్గదర్శకం!!

**● స్వాతంత్ర్య అమరవీరుల త్యాగాలకు గుర్తు "షాహిద్ దివస్" ● గాంధీ అహింసా మార్గం ఆదర్శవంతం ● ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా**




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రపంచ దేశాలకు గాంధీ మహాత్ముడు మార్గదర్శకం అని కొనియాడారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా. ఈ మేరకు గురువారం కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే స్వాతంత్ర్య అమరవీరుల త్యాగాలకు గుర్తుగా "షాహిద్ దివస్" నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, పలువురు లెక్చరర్లు జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..... గాంధీ అహింసా మార్గం ఆదర్శవంతం అని ప్రశంసించారు. భారతదేశాన్ని ఒక జాతిగా నిర్మించడానికి మహాత్మా గాంధీ చేపట్టిన జాతీయ ఉద్యమం మన దేశాన్ని ఒక త్రాటి పైన నిలిపిందని అన్నారు. యువత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు, ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు సాంబశివరావు, కిరణ్మయి, తిరుపతి, సుబ్బారావు, సవిత, శారద, శ్రీదేవి, శంకరయ్య, సురేష్, స్రవంతి, ఉషారాణి, నరేష్, రామకృష్ణ, రవీందర్, సమత, అరుణ్, నరేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పీసరి కృష్ణారెడ్డి ని శాలువా కప్పి అభినందించిన ఈటల రాజేందర్



**దుండిగల్ జనవరి 30 (వార్తాప్రభ) :** బీజేపీ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి బీజేపీ నాయకులు కార్యకర్తలతో గురువారం ఎంపీ ఈటల రాజేందర్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా నియమితులైన పీసరి కృష్ణారెడ్డిని శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కార్యకర్తలు, నాయకులను అందరిని కలుపుకొని పార్టీని మరింత ముందుకు తీసుకురావాలని, ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ కు కేవలం 10 కిలోమీటర్ల దూరం ఎలాంటి అభివృద్ధికి నోచుకోని దుండిగల్ మున్సిపాలిటీలో అప్పుడే విలీనం చేసిన శివారు గ్రామమైన నాగులూరు బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షుల హెూదాలో సమస్య పై ఎంపీ కి, బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాల స్థలం కేటాయించగలరని మెమోరాండం ఇవ్వడం జరిగిందని. దుండిగల్ మున్సిపల్ మారుమూల గ్రామమైన నాగులూరు గ్రామంలో తీవ్ర సమస్యలతో సతమతమవుతున్న గ్రామ ప్రజలు రోడ్లు,స్మశాన వాటిక, ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగ్గా లేక విద్యార్థులు ఉద్యోగులు, తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని, కనీసం రేషన్ షాప్ కూడా లేక 5 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని, ఈ గ్రామంలో నిరుపేద దళితులే ఎక్కువే అయినా వారిని పట్టించుకునే నాధుడే లేని గత పాలకులు అని వాపోయిన గ్రామ బీజేపీ యువ నాయకుడు మధుసూదన్ ఒక్కసారి నాగులూరు గ్రామాన్ని సందర్శించి తమ సమస్యలు పరిష్కరిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విగ్నేశ్వర్, జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్,నల్ల రామచంద్రరెడ్డి,డి ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ బీసీ మోర్చా అధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు,యువమోర్చ నాయకులు ఆకుల విజయ్,భాను గౌడ్,ఎం వెంకటేష్ నాయక్,ఎం అతీష్ బాబు,మురళిదర్, కొమ్ము ప్రశాంత్,శ్రీధర్ గౌడ్, చిన్నముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## నామినేటెడ్ పోస్టుకు 100 శాతం న్యాయం చేస్తోంది ఆయనేనా?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు విడతల్లో 79 కార్పొరేషన్లకు పాలకవర్గాలను నియమించారు. తొలి విడత 20 కార్పొరేషన్లు, రెండో విడతలో 59 కార్పొరేషన్లకు చైర్మన్లు నియమితులయ్యారు. అయితే వీరిలో దాదాపు అందరూ తమ బాధ్యతలను స్వీకరించినా, ఎవరు ఏం చేస్తున్నారో కూడా తెలియడం లేదు. కానీ, ఒకే ఒక్కడు మాత్రం తన పదవికి వంద శాతం న్యాయం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఆ ఒక్కడే ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీ.వీ.రెడ్డి. ప్రతిపక్షంలో ఉండగా పార్టీ అధికార ప్రతినిధి తన స్వరాన్ని సమర్థంగా వినిపించిన జీవీ రెడ్డి, ఇప్పుడు ఫైబర్ నెట్ చైర్మన్ గా తనదైన ముద్ర వేస్తున్నారు. అధినేత చంద్రబాబు ఇచ్చిన టాస్క్ ను పూర్తి చేస్తున్నారని అభినందనలు అందుకుంటున్నారు.మోడీతో బంధంపై కీలక వ్యాఖ్యలు! రాష్ట్రంలో దాదాపు వందకు పైగా కార్పొరేషన్లు ఉన్నాయి. కానీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే కార్పొరేషన్లు కొన్నే. అలాంటి వాటిలో ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ అగ్రస్థానంలో ఉంటుంది. చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీ ఫైబర్ నెట్ స్థాపించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి బ్రాడ్ బాండ్ సేవలు అందించాలనేది ఈ కార్పొరేషన్ ప్రధాన ఉద్దేశం. 2019కు ముందే రాష్ట్రవ్యాప్తంగా ఫైబర్ నెట్ సేవలను విస్తరించారు. తక్కువ ఖర్చుతో టీవీ, ఇంటర్నెట్, ఫోన్ సౌకర్యం కల్పించారు. ప్రజల ఆదరణ చూరగొన్న ఫైబర్ నెట్ 2019 తర్వాత పేలవ పనితీరుతో తీవ్రంగా నష్టపోయింది. దాదాపు దివాళా అంచుకు చేరింది. ఈ పరిస్థితుల్లో ఈ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జీవీ రెడ్డి మళ్లీ గాడిలో పెడుతున్నారు. ఇక గత ప్రభుత్వంలో చోటుచేసుకున్నాయని ఆరోపణలు ఉన్న పలు అంశాలపై చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా, అప్పటి ప్రభుత్వం ఆయనపై ఫైబర్ నెట్ స్కాంకు పాల్పడ్డారని కేసు నమోదు చేసింది. అయితే ఈ కేసుకు తగిన ఆధారాలు లేవని పోలీసులు దాఖలు చేసిన చార్జిషీటును కోర్టు కొట్టివేసింది. దీనిపై ఓ పత్రిక కథనాలు ప్రచురిస్తే చైర్మన్గా తన వాణి సమర్థంగా వినిపించారు జీవీ రెడ్డి. అంతేకాకుండా అప్పటి ఫైబర్ నెట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తప్పుడు కేసు నమోదు చేశారని, వారిపై తిరిగి సీఐడీ కేసు నమోదు చేయాలని కోరుతూ అధినేత మన్ననలు అందుకుంటున్నారు. దాదాపు దివాళా అంచుకు చేరిన ఫైబర్ నెట్ ను తిరిగి నిలబెట్టడంలో ఒక ప్రణాళిక ప్రకారం నడుచుకుంటున్నారు జీవీ రెడ్డి. ముందుగా అడ్డగోలు నియామకాల ద్వారా సంస్థలో చేరిన ఉద్యోగులను ఏరిపారేశారు. ఎలాంటి నియామక పత్రాలు లేకుండా ఉద్యోగాల్లో చేరిన దాదాపు 600 మందిని ఒకేసారి తొలగించి స్పీడ్ చూపించారు. కూటమి ప్రభుత్వంలో 79 మంది చైర్మన్లు ఉండగా, ఎవరూ కూడా జీవీ రెడ్డిలా ఇంత వేగంగా, స్వతంత్రంగా వ్యవహరించలేకపోతున్నారని ఆ పార్టీలో వినిపిస్తోంది. ఒకవైపు సంస్థలో ఉద్యోగులను తొలగించి ఆర్థికభారం తగ్గించుకోవడంతోపాటు గత ప్రభుత్వంలో అధిక మొత్తం వసూలు చేసిన వ్యూహం సినిమా నిర్మాతల నుంచి తిరిగి ఆ డబ్బు వసూలు చేయడానికి నోటీసులు జారీ చేయడం వరకు జీవీ రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా కార్పొరేషన్లో తన ముద్ర స్పష్టంగా ఉండేలా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఫైబర్ నెట్ అందిస్తున్న ప్లాన్ రివైజ్ చేయడంతోపాటు, దేవాలయాలకు ఉచితంగా కనెక్షన్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇలా మూలకు చేరిన ఫైబర్ నెట్ సంస్థకు జీవం పోయడంతోపాటు వ్యక్తిగతంగా తన సమర్థత చాటుకుంటున్న జీవీ రెడ్డి.. ఒకేఒక్కడుగా నిలుస్తున్నాడు. అధినేత చంద్రబాబు ఆశీస్సులతో ఆయన రాజకీయ లక్ష్యాలను నెరవేర్చడంతోపాటు సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారని అభినందనలు అందుకుంటున్నారు.

## ఆదూరుపల్లి సచివాలయంలో లాప్టాప్ చోరీ

**చేజర్ల జనవరి 30 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లి సచివాలయంలో లాప్టాప్ చోరీ జరిగింది.డిజిటల్ అసిస్టెంట్ బి వెంకమ్మ ఆధార్ సేవలకు ఉపయోగించే లాప్టాప్ మాయమైనట్లు గురువారం స్థానిక చేజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అక్షర ప్రబోధ గీతి



ధైర్యాన్ని నింపుకొని
సింహంలా జీవించు
నమ్మకాన్ని పెంచుకొని
పక్షి వోలె విహరించు
పిరికితనము వదులుకొని
వీరునిలా కన్పించు
స్వయం కృషిని నమ్ముకొని
ప్రగతి బాట పయనించు
నిరంతర సాధనతో
విజయాలు సాధించు
సడలని పట్టుదలతో
లక్ష్యాన్ని ఛేదించు
చరిత్రలో నీ కోసము
ఒక పుట కేటాయించు
దానికై అహర్నిశలు
పోరాటం సాగించు
కన్నవారి కలలను
సాకారం గావించు
గురుదేవుల ఆశలను
ఖచ్చితంగా బ్రతికించు

**గద్వాల సోమన్న**
9966414580

# సృష్టిలో ప్రతి జీవికి దాహం సర్వసాధారణ మైన విషయం

### మూగ జీవాల దాహార్తి తీర్చడం మానవ ధర్మం





**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నీళ్లు లేక అందుబాటులో ఉన్న మురికి నీళ్లు తాగి అవులు, కుక్కలు, పక్షులు వంటి మూగజీవులు అనారోగ్యం పాలవుతున్నాయి. అవి చూసి చలించిపోయిన పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుల పరమేశ్వర రావు వెంటనే స్పందించి తన (సభ్యులు) మిత్రబృందంతో చర్చించి విజయవాడ మంగళగిరి నగరాల్లో జంతు ప్రేమకులతో మాట్లాడి ఈ సమస్యని వాళ్లకి వివరంగా చెప్పి అనేక చోట్ల మంచినీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ లోని దాతలు కూడా ఈ అంశంపై వెంటనే స్పందించారు. విజయవాడ అనేక ప్రాంతాలలో కొత్తవి నీటి తొట్టెలు ఏర్పాటు చేయటానికి ముందుకు వచ్చారు.ఏర్పాటు చేసిన నీటి తొట్టెలో ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళల్లో నీళ్లు పోసి చూసుకునే విధంగా తగిన ఏర్పాటు చేశారు.విజయవాడ, మంగళగిరి ప్రాంతాలలో జంతు ప్రేమికులు కూడా వెంటనే సంధించి ఇది చాలా మంచి కార్యక్రమం ఇందులో తాము కూడా ఈ పుణ్య కార్యక్రమంలో మేము కూడా పాల్గొంటాం అని స్వతంత్రంగా ముందుకు వచ్చారు. స్థానికులు ముందుకు రావడం చాలా ఆనందించదగ్గ విషయం అని కందుల పరమేశ్వర రావు అన్నారు.జంతు ప్రేమికులు డేగల రామారావు(మంగళగిరి ) వెంటనే స్పందించి అనేక ప్రాంతాలలో నీటి తొట్టేలు ఏర్పాటు చేయటానికి తన వంతు సహాయ సహకారాలు అందించారు.ఇలాంటి పుణ్య కార్యక్రమాలు తమ మిత్రబృందం సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. అక్కడక్కడా ఏర్పాటుచేసిన నీటి తొట్టెలో ఎప్పుడు నీళ్లు ఉండేలా వాళ్ల మిత్రబృందంతో కలిసి చూసుకుంటామని హామీ ఇచ్చారు.దాతలు అట్లూరి శ్రీదేవి కడియం సూరిబాబు,సీరా రమేష్ కుమార్,గన్నవరపు శ్రీనివాసరావు,కుక్కమళ్ల ప్రసంగి,షఫీ,చిర్ర రామకృష్ణ ,ఈ కార్యక్రానికి సహకరించిన దాతల కూ,సహాయ సహకారాలు అందించిన ట్రస్ట్ మిత్రబృందానికి పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ నుంచి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని కందుల పరమేశ్వర రావు అన్నారు.

# జివిఆర్ నగర్ వాటర్ ట్యాంక్ నీరు ను ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని జివిఆర్ నగర్ లో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను త్వరలో అందుబాటులో తీసుకొచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా దేవినగర్, మధురానగర్, జివిఆర్ నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఆర్ నగర్లో నిర్మించిన 1500 కి.లీ సామర్థ్యం గల రిజర్వాయర్ కు డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ను ఏర్పాటు చేసి ప్రజలకు త్వరగా మంచినీటి సరఫరా ఆ ట్యాంకు ద్వారా అందుబాటులోకి రావాలని అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 పథకం కింద చేస్తున్న ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని అన్నారు. 30 వ డివిజన్ తదితర ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా జరగటం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం తగ్గించే దిశగా ఫౌంటెన్లలు ఆధునికరించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిత్యం రద్దీగా ఉండే బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు హైవేలో కాలుష్య రహిత వాతావరణన్ని కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటుచేసిన ఫౌంటెన్లను ఆధునికరించేల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్ నుండి రామరప్పాడు వరకు పర్యటించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బెంజ్ సర్కిల్ దగ్గర నుండి రామవరప్పాడు హైవేలో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన 13 ఫౌంటెన్లను కాలుష్యం తగ్గించే విధంగా ఆధునికరించరాలని అధికారులను ఆదేశించారు. అక్కడ జరుగుతున్న గ్రీనింగ్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ సక్రమంగా జరిగేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) పి. సత్యకుమారి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# "ముందు జాగ్రత్తలతో న్యూరోపతిని నిరోధించవచ్చు -డాక్టర్ టీ సేవకుమార్

**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దీర్ఘకాల మధుమేహ బాధితులలోను, కొన్ని విటమిన్ల లోపాలు గల వారిలోనూ తలెత్తే నరాల సమస్య అయిన "న్యూరోపతి"ని ముందు జాగ్రత్తల ద్వారా నిరోధించవచ్చునని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ నిర్వాహకులు డాక్టర్ టి . సేవ కుమార్ అన్నారు .గురువారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ





మందిరంలో ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత న్యూరోపతి పరీక్ష శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ మేనేజర్ పి. నిర్మలరాణి అధ్యక్షత వహించారు . డాక్టర్ టి సేవ కుమార్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహ బాధితులలో దీర్ఘకాలం రక్తంలోని షుగర్ శాతం అసాధారణంగా అధిక స్థాయిలో ఉండటం వల్ల ,నరాల కణాలపై ఉండే కణత్వచం దెబ్బతిని నరాలవిధి నిర్వహణలో అసాధారణ మార్పులు వస్తాయన్నారు. ఫలితంగా అరిచేతులు అరికాళ్ళు తిమ్మిర్లు ,మంటలు ఉంటాయన్నారు .అలానే మనం తీసుకునే ఆహార%శీ% లో సరైన మోసాదులో బి కాంప్లెక్స్ తో పాటు కొన్ని ఇతర విటమిన్లు లోపించిన కూడా నాడీ కణాల కణత్వచం దెబ్బతింటుందన్నారు. అందువలన మధుమేహం లేకపోయినా అరికాళ్ళ, అరిచేతులలో మంటలు వస్తాయన్నారు .న్యూరోపతిని, దాని స్థాయిని" బయోథీ సియోమీటర్" ద్వారా నిర్ధారణ చేయవచ్చునన్నారు. కాళ్లు చేతులలో మంటలు గలవారు మధుమేహ పరీక్షలు, మధుమేహం లేనివారు, ముఖ్యంగా విటమిన్ లోపాలలో విటమిన్ బి 12 వంటి పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. న్యూరోపతికి నేడు మంచి చికిత్స లభ్యమవుతుందన్నారు. సభాధ్యక్షులు , ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి. నిర్మల రాణి మాట్లాడుతూ న్యూరోపతి పై ప్రజల్లో శాస్త్రీ అవగాహన కల్పించడం ఎస్ హెచ్ ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ లక్ష్యమన్నారు .ఆ లక్ష్యం తోనే ప్రతి సంవత్సరం రెండుసార్లు న్యూరోపతి పరీక్ష ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.సభానంతరం బయో థిషియో మీటర్ ద్వారా న్యూరోపతి పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రోక్టర్ అండ్ గ్యాంబ్లీకంపెనీ ప్రతినిధి డి .శివ సత్యనారాయణ , సాయిరాం , ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యతను ప్రజలను అడిగి తెలుసుకున్న విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర






**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత ఎలా ఉందని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా భావాజీపేటలోని గులాబీ తోట, లో ఉన్న అన్న క్యాంటీన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రజలను స్వయంగా మెనూ కు తగ్గట్టుగా ఆహారం పెడుతున్నారా, నాణ్యత ఎలా ఉంది, అన్న క్యాంటీన్ లో సమయానికి ఆహారం అందు తుందా, డబ్బులు ఎంత చెల్లించవలసి వస్తుంది, వంటి విషయాలపై ఆరా తీశారు. ప్రతి అన్న క్యాంటీన్ ను పర్యవేక్షించడానికి ఉన్న నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు నాణ్యతను, పరిశుభ్రతను చూసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని,ఆర్టీసీ చైర్మన్ కొన కళ్ళ, చేతులు మీదుగా.....

### ఉమ్మడి కర్నూలు జిల్లా గౌడ సంఘం, కల్లుగీత కార్మికులసంఘాల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ







**విజయవాడ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కర్నూలు జిల్లా గౌడ సంఘం,కల్లుగీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో 2025 గౌడ (ఈడిగ) క్యాలెండర్ ను రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ స్టాంపుల మంత్రి అనగాని సత్యప్రసాద్ , మాజీ పార్లమెంట్ సభ్యులు,ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి చేతులు మీదుగా గురువారం క్యాలెండర్ ని ఆవిష్కరించారు. కర్నూలు సమైక్య జిల్లాల గౌరవ అధ్యక్షులు ఎస్ కాజన్నగౌడ్, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. నాగశేషన్న గౌడ్, రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వాకా వెంకటేశ్వరావు గౌడ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరక్టర్ యస్ లక్ష్మీ శైలజ గౌడ్ ,యం హుసేనయ్య గౌడ్, బాష్యం నాగేంద్ర గౌడ్,, గుండ్రాసి రామకృష్ణాగౌడ్,ఎన్ను చంద్రశేఖర్ గౌడ్.వాకా వెంకటేశ్వరావు గౌడ్ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ను అమలు చేయండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు




**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా - గుంటూరు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో, జాతీయ నాయకులను మినహాయించి, రాజకీయ నాయకుల విగ్రహాలను కప్పివేయాలని, ఫ్లెక్సీలు, బానర్లు తక్షణమే తొలగించాలని, గురువారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**గోనెగండ్ల.జనవరి 30. (వార్తాప్రభ ప్రతినిధి)** :గురువారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్లలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిబ్బందితో కలిసి ఎంపీడీవో మణి మంజరి పరిశీలించారు.అనంతరం మస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనికి సంబంధించిన వివరాలను కూలీలకు తెలిపారు.ఉపాధి పథకం కింద పనికి వచ్చే కూలీలు పని ప్రదేశంలోకి వచ్చిన సమయం నుంచి 4 గంటలు కచ్చితంగా పని చేయాలని చెప్పారు. నిర్దేశించిన కొలతల మేరకు పనిచేయాలన్నారు.గ్రామంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పిస్తామని తెలిపారు. అలాగే రోజువారి వేతనం 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రజలు వలస వెళ్లిపోకుండా ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో మహబూబ్ బాషా,ఈసీ ఉస్మాన్, టెక్నికల్ అసిస్టెంట్ ఫరూక్, సీనియర్ మేటి రాంపురం రఫిక్, రమేష్, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ ఆర్ సిపి ఫీజ్ పోరు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు**



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్ర బాబు సర్కార్ పై నిరసన గళం విప్పే విధంగా ఫిబ్రవరి 5వ తేదీన వైయస్ ఆర్ సిపి ఫీజ్ పోరు పేరుతో అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలకు విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి కలెక్టర్లకు డిమాండ్ లతో వినతి పత్రం అందజేయనున్నారు. ఈ పోరు సంబందించిన పోస్టర్ ను తాడేపల్లి లోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైసిపి నేతలు మాజీ మంత్రులు వెలంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ల తిప్పి రెడ్డి, కాకుమాను రాజశేఖర్, విద్యార్థి విభాగం నాయకులూ పానుగంటి చైతన్య, రవి చంద్ర చేతులు మీదుగా ఆవిష్కరించారుఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఎటువంటి ఆటంకం కలగకుండా వారి చదువులు పూర్తి చేయడానికి నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజ్ రియంబర్స్మెంట్, ఉచిత విద్య వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసారన్నారు. తరువాత జగన్ మోహన్ రెడ్డి విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన, అమ్మఒడి, గోరు ముద్ద వంటి పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసారన్నారు. నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్న ఫీజ్ రియంబర్స్మెంట్ పథకం కింద విద్యార్థుల చదువుల కోసం చెల్లించవలసిన ఫీజ్ ని ఇప్పటి వరకు చెల్లించకుండా పెద్ద చదువులు, ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులను ఇబ్బంది పడే విధంగా, వారి యొక్క భవిష్యత్తు రోడ్ మీద పడే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమన్నారు. నాడు పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి కేజీ నుంచి పిజి వరకు ఉచిత విద్యను అందిస్తానని హామీ ఇచ్చారన్నారు. దరిమిలా జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరవాత 5 సంవత్సరాల పాలనలో విద్య వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ మీడియం లో చదవాలని, రాష్ట్రంలోని పిల్లలందరూ ఉన్నత చదువులు చదవాలని, మంచి పేరు తెచ్చుకునే విధంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను నాడు – నేడు పేరుతొ ప్రయివేటు పాఠశాలకు దీటుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు, చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తే చదువులో బాగా రాణిస్తారని నమ్మకంతో మేనిఫెస్టో లో లేనప్పటికీ జగనన్న గోరు ముద్ద పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. జగన్ హయంలో స్కూల్ బాగ్ లు, డ్రెస్ లు, షూస్, పుస్తకాలు విద్యార్థులకు అందించడం లో పెను మార్పును తీసుకువచ్చారన్నారు. డిప్యూటీ సియం హోదాలో పవన్ కళ్యాణ్ ఒక ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాల లేదా ప్రయివేటు పాఠశాల అన్ని ఆశ్చర్యపోయారని జగన్ మోహన్ రెడ్డి పరిపాలన విధానంలో మార్పు అన్ని కొనియాడారు. అటువంటి విద్యార్థులను నేడు రోడ్డున పడేసేవిధంగా నేడు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వాళ్ళ ఫీజ్ బకాయిలు చెల్లించకుండా వాళ్ళ చదువులు మధ్యలోనే ఆగిపోయే విధంగా నేడు కూటమి ప్రభుత్వం పరిపాల జరుగుతుందన్నారు. వెంటనే విద్యార్థుల ఫీజ్ లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫిబ్రవరి 5వ తేదీన అన్ని జిల్లాల కలక్టరేట్ లలో వినతి పత్రం అందించడం జరుగుతుందని. విద్యార్థుల భవిష్యత్తు కాపాడమని, బకాయలు చెల్లించమని కోరడం జరుగుతుందన్నారు. కలక్టరేట్ ల వద్ద వినతి పత్రంతో ఈ ఉద్యమం ఆగదని వారి యొక్క ఫీజ్ లు చెల్లించే వరకు విద్యార్థులకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున తోడుగా ఉంటామని అన్నారు. ఫిబ్రవరి 5న ప్రతి జిల్లాల కలెక్టరేట్ల వద్ద జరిగే ఫీజ్ పోరు కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం మెడలు వంచే విధంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులుతో కలిసి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించిన శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, జనవరి,30:( వార్తా ప్రభ)**సత్యం, అహింస మార్గాలే ఆయుధంగా దేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నోబుల్ స్కూల్ దగ్గర ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.... అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా చేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారత వనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట వరవడిని నేర్పిన మహోన్నత వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లేపల్లి సదానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దోయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాట్ల శ్రీనివాస్, కార్యదర్శులు, రాజు యాదవ్, కసర వేణి యాదగిరి, శ్రీనివాస్, నాయకులు నాయకం భాస్కర్, వీర్ల బుజ్జి, నాగేష్ రజక, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ." గాంధీ చిత్రపటానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాళులు" .



**ఎల్బీనగర్/వార్తాప్రభ(జనవరి30):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన నివాసంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ, సమాజంలో సత్యం, అహింస మార్గాలను అనుసరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. గాంధీజీ చూపిన మార్గం మనకు నేటికీ ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# నకిలీ టాస్క్ ఫోర్స్ అధికారి

**హోంగార్డ్ టాస్క్ ఫోర్స్ అధికారి వేషం**

**గుట్టు రట్టు చేసిన మచిలీపట్నం రూరల్ పోలీసులు**



**మచిలిపట్నం జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా రేపల్లె చోడాయిపాలెం గ్రామం కు చెందిన చిక్కాల సుమన్ అను అతను 2006 సంవత్సరం నుండి హోం గార్డుగా పనిచేస్తు విధులు నిర్వహిస్తున్నాడు. అప్పటినుండి అతను అనేక మంది పోలీస్ అధికారుల వద్ద పనిచేసినట్లు కవరింగ్ ఇస్తూ మోసాలకు పాల్పడుతున్నాడు. హోంగార్డ్ సుమన్ చెడు వ్యసనాలకు, క్రికెట్ బెట్టింగులకు అలవాటు పడి డబ్బును పోగొట్టుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఇతగాడు ఈ మధ్యకాలంలో హోంగార్డు డిప్యూటేషన్ పై జి ఆర్ పి ఎఫ్ విజయవాడ లో విధులు నిర్వహిస్తున్నారు. హోంగార్డు సుమన్ ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ డబ్బులు ఏ విధంగానైనా సరే సంపాదించాలనే దురుద్దేశంతో గూగుల్లో కొంతమంది సర్పంచుల ఫోన్ నెంబర్లు సేకరించి వారి ద్వారా ఆ గ్రామంలో ఉన్న వైన్ షాపుల వివరాలు వారి ఫోన్ నెంబర్లు తెలుసుకుని సదరు వైన్ షాప్ కు చెందిన వ్యక్తులకు ఫోన్లు చేసి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడు.ఇటీవల కాలంలో మచిలీపట్నం తాళ్లపాలెం పంచాయతీలో గల వసుధ వైన్స్ కు ఫోన్ చేసి తాను ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ నుండి మాట్లాడుతున్నట్లు తనకు 6000 రూపాయలు ఫోన్ పే చేయమని లేదంటే వారి షాపు లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. వసుధ వైన్స్ యాజమాన్య నుండి వద్ద నుండి 6000 రూపాయలు ఫోన్ పే లో డబ్బులు తీసుకున్నాడు. మరల రెండవ రోజు సుమారు 9 గంటల ప్రాంతంలో సదరు హోమ్ గార్డ్ పనిమీద మచిలీపట్నం వచ్చి వసుధ వైన్స్ యాజమానికి ఫోన్ చేసి డబ్బులు అడిగాడు అయితే తన అకౌంట్లో డబ్బులు లేవని కాష్ మాత్రమే ఉన్నదని చెప్పి క్యాష్ చేతికి ఇస్తానని హోంగార్డును బీచ్ రోడ్ లో గల ఎస్వీహెచ్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్దకు రమ్మని చెప్పాడు. వసుధా వైన్స్ యజమానికి అనుమానం వచ్చి పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. వసుధ వైన్స్ యాజమాని ఇచిన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన రూరల్ ఎస్సై సత్యనారాయణ అనంతరం నకిలీ టాస్క్ ఫోర్స్ అధికారి వేషం వేసుకున్న హోంగార్డు ను రిమాండ్ కి తరలించారు

## బైక్ ఆటో మెకానిక్ లతో కైకలూరు టౌన్ సీఐ కృష్ణ సమావేశం.

**నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యత వివరించిన సీఐ.**



**కైకలూరు జనవరి 30 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్,ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్ఆదేశాలపై కైకలూరు టౌన్ లో దొంగతనాలు, ట్రాఫిక్, సైబర్ నేరాలు, సి సి కెమెరాల గురించి ముఖ్య ఉద్దేశంతో కైకలూరు టౌన్ సిఐ పి కృష్ణ మరియు టౌన్ ఎస్ఐలు డి వెంకట్ కుమార్ మరియు ఆర్ శ్రీను లు కైకలూరు పోలీస్ స్టేషన్ నందు కైకలూరు టౌన్ పరిధిలో లో ఉన్న బైక్, ఆటో మెకానిక్ షాప్ యజమానులు మరియు మెకానిక్ ల అందరితో సమావేశమును నిర్వహించినారు.నేర నిరోధంలో సి, సి.టి.వి యొక్క ఉపయోగాల గురించి వివరించి అన్ని బైక్, ఆటో మెకానిక్ షాపుల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా కైకలూరు టౌన్ నందు పైలట్ ప్రాజెక్టు వర్క్ గా కైకలూరు టౌన్ పోలీస్ వారు టౌన్ అంతా కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటుకు బైక్,ఆటో మెకానిక్ షాప్ యజమానుల యొక్క సహాయ సహకారాలు అందించాలని చెప్పి కోరడమైనది. అదేవిధంగా కైకలూరు టౌన్ లో మెకానిక్ షాపులు వారు తమ దగ్గరకు వచ్చే వాహనాలను రోడ్డుపై నిలిపి ఉంచడం వల్ల టౌన్ లో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది.మరియు రోడ్లు ఇరుకుగా ఉన్నందున రిపేర్ కి వచ్చే బైక్లు మరియు ఆటోలు రోడ్డు మీద నిలపకుండా రిపేరు చేయాలని అదేవిధంగా ట్రాఫిక్ కి ఎలాంటి అంతరాయం కలిగించకుండా చూడాలని కోరడమైనది.అదేవిధంగా ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరగటం వల్ల సైబర్ నేరాలు గురించి పూర్తి అవగాహన కార్యక్రమం కూడా చెప్పడం జరిగింది.ఎవరైనా సైబర్ నేరానికి గురి అయ్యితే 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని చెప్పి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ లో ఉన్న 54 బైక్, ఆటో మెకానిక్ షాప్ యజమానులు, మెకానిక్ లు కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## " మహాత్మా గాంధీకి నివాళులర్పించిన రాచకొండ సిపి".



**ఎల్బీనగర్/వార్తప్రభ, (జనవరి30):**మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్మెట్లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో గాంధీజీకి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కమిషనర్ మాట్లా బారు. గాంధీజీ శాంతియుత పోరాటం ద్వారా దేశ స్వాతంత్రం సాధించారని,వారి ఆలోచనలే దేశ ఐకమత్యానికి పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. గాంధీజీ నిరాడంబర జీవన విధానాన్ని అనుసరించడం మహాత్ముడికి నిజమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, అడ్మిన్ డీసీపీ ఇందిర తదితరులు పాల్గొన్నారు



# నోటీసులు ఇచ్చాము అంటున్న ఎం పి ఓ ..చర్యలు ఏవి ?

● చర్యలు చేపడితే నిర్మాణం ఎలా పూర్తికావస్తుంది ● జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం పట్టించుకోని అధికారులు ● శ్రీనగర్ పంచాయతీలో అనేక అక్రమ నిర్మాణాలు ● మాకు ఏమీ పట్టదు అన్నట్టు చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు ● 1/70 కి తూట్లు

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీలో అనుమతులు లేకుండా హద్దులు దాటి జి ప్లస్ త్రీ లిఫ్టుతో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇవేవీ పట్టనట్లు వ్యవహరిస్తు చొద్యం చూస్తున్న పంచాయతీ మండల జిల్లా అధికారులు. 1/70 యాక్ట్ ను తుంగలో తొక్కుతూ లిఫ్ట్ సౌకర్యాలతో జి ప్లస్ త్రీ నిర్మాణాలు కట్టేస్తున్నారు. జి ప్లస్ త్రీ నిర్మనల విషయాలపై ఎంపిఓ శ్రీనివాసరావును వివరణ కోరగా నోటీసులు ఇచ్చాము చర్యలు చేపడతాము అంటున్నారు. మరి నోటీసులు ఇచ్చి చర్యలు చేపడితే నిర్మాణం ఎలా నిర్మాణాలు అవుతున్నాయి..ఏజెన్సీ చట్టాలు శ్రీనగర్ పంచాయతీకి వర్తించవు అన్న రీతిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న పంచాయతీ సిబ్బంది నోటీసుల ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప వారి పని ఏంటో వారు చేయలేకపోతున్నా పరిస్థితి నెలకొన్నది ఇదంతా ఒక ప్లాను ప్రకారమే జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పునాది వేసినప్పుడే అడ్డుపడాల్సిన పంచాయతీ సిబ్బంది జి ప్లస్ త్రీ నిర్మాణం చేసినా కూడా కల్లుండి చూడలేని రీతిగా వ్యవహరిస్తున్నారని ఎటువంటి సందేహం లేదని కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ప్రతిరోజు పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే ఈ నిర్మాణం దాటి వెళ్ళలి. మండల అధికారులు పంచాయతీలలో పర్యవేక్షించాలి అంటే జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం దాటే వెళ్లాలి అలాంటప్పుడు ఎవరికి కనిపించలేదంటారా లేక ముడుపులు ఏమైనా అందాయ అని అనుకుంటున్న ప్రజలు. శ్రీనగర్



పంచాయతీలో కొత్తగా ఇండ్లు కొనుక్కున్న వాళ్ళ దగ్గర నుండి పేర్లు మార్చడం కొరకు లక్షల వసూలు చేస్తున్నారని వినికిడి. ఇటువంటివి దాదాపు ఈ పంచాయతీలోనే పదుల సంఖ్యలో ఉన్నాయంటే మొత్తం మండల వ్యాప్తంగా ఎలా ఉందో పరిస్థితి ఊహించుకోవచ్చు. కాబట్టే అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది వీటిని అరికట్టేది ఎవరు? నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు . వాటిని ఆపే ప్రయత్నం ఏ అధికారి చేయలేకపోవడం వంటివి చూస్తుంటే శ్రీనగర్ పంచాయతీలో ఏ విధంగా డబ్బు చేతులు మారుతుందో అర్థమవుతుంది. ఇకనైనా జిల్లా అధికారులు కల్పించుకొని అక్రమ నిర్మాణాలను ఆపాలని కోరుతున్నా ప్రజలు..

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ కు సత్కారం



**ఇబ్రహీంపట్నం, జనవరి 30 (వార్తా ప్రభ ప్రతినిధి):–** బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ను బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి, రాము దంపతులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైనందుకు దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

**అమరావతి గ్రౌండ్స్ లో ఏ ఎల్ ఐ ఎం సి ఓ, జిల్లా వికలాంగ సంక్షేమ శాఖ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో**

## దివ్యాంగులు, వృద్ధులకు ఉపకరణాల గుర్తింపు శిబిరం



**కనిగిరి జనవరి 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు ఉప కరణాల గుర్తింపు శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. నియోజకవర్గం నుంచి కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దివ్యాంగులు ఈ గుర్తింపు శిబిరానికి తరలివచ్చారు. దివ్యాంగులు, వృద్ధులు పేరు నమోదు చేసుకుని వారికి కావలసిన వివిధ రకాల ఉపకరణాలను త్వరలో మంజూరు చేయమన్నారు. ఎంపికైన వారికి ఓ నెలలో ఉచితంగా ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్, చేతి కర్రలు, సంక కర్రలు తదితర ఉపకరణాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా మాట్లాడి భరోసా కల్పించారు. అత్యవసరంగా అర్హులైన ఐదు మందికి ఉచితంగా వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సహాయ సంస్థ మేనేజర్ జి అర్చన, సిబ్బంది, మానవతా సంస్థ సోమిశెట్టి శ్రీనివాసులు, ఏ ఎల్ ఐ ఎం సి ఓ ప్రతినిధులు, షేక్ జంషెర్ అహ్మద్, దొరసాని, రెహమాన్, కరీముల్లా, తులసి, పార్వతి, అమ్ములు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం వస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న మహనీయుడు మహాత్మా

**బిజెపి నేత ఎం రవి కుమార్ యాదవ్.**



**శేరిలింగంపల్లి,జనవరి 30 (వార్తాప్రభ):**జాతిపిత,మహనీయులు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మాక్తా మహబూబ్ పేట్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి మియాపూర్ డివిజన్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందగలం అనే మార్గం చూపిన మహనీయుడని, మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మాగాంధీజీ ఒకరని, ఆయన మనకు అహింస, సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసి, వాటిని వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు, మహాత్మాగాంధీ ఆశయాలు, జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అవ్వాలని,అట్టడగు వర్గాల వారికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరుకున్నారని,గ్రామ స్వరాజ్యం వస్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆలోచించిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్,రాష్ట్ర,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు,బీజేవైఎం నాయకులు,ఎస్సీ ఎస్టీ మోర్చా నాయకులు మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్, జనవరి,30:(వార్తా ప్రభ)**జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎనిమిదో వార్డులో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాలు ముదిరాజ్.విట్టల్ మాధవ్. మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లితో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..

**ఎంపీ మల్లు రవి,నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరు.**

**హైదరాబాద్ /ఎల్బీనగర్,జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** తెలంగాణ సచివాలయంలో గురువారం రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరుపై చర్చించి, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.



# శ్రమ శక్తి సంఘాల వ్యవస్థను బలోపేతం చేయండి

● కూలీల వేతనం రూ. 295కు తక్కువ కాకుండా చూడాలి ● ఎస్ డబ్ల్యు పి సి షెడ్ వద్ద వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయండి ● సూక్ష్మ పోషకాల లోపాలపై రైతులకు అవగాహన కల్పించండి ● చెవుటూరు లో ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ





**జి.కొండూరు,జనవరి 30 (వార్తాప్రభ) :** శ్రమ శక్తి సంఘాల వ్యవస్థను బలోపేతం చేసి కొత్త గ్రూపులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటన, ఆకస్మిక తనిఖీల్లో భాగంగా కలెక్టర్ గురువారం ఉదయం జి.కొండూరు మండలంలోని చెవుటూరు గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భం గా కలెక్టర్ లక్ష్మీశ గ్రామ శివారు లో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కాబడిన నిమ్మతోటను పరిశీలించి అక్కడున్న రైతులతో మాట్లాడారు. సూక్ష్మ పోషకాల లోపాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.రైతులు సేంద్రియ ఎరువు ల వినియోగంపై మొగ్గుచూపేలా, భూమి లో సూక్ష్మ పోషకాల లోపాన్ని ఎలా అరికట్టాలో రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు పరిశీలించారు.ఈ రోడ్ల నాణ్యతపై పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించా లన్నారు.రోడ్లకు రెండువైపులా బెరమ్స్ పోసి డ్రెయిన్లు ఉండేలా చూడాలని సూచించారు.గ్రామంలోని మినీ గోగులం షెడ్ ను పరిశీలించారు.ఈ షెడ్ల ఉపయోగాలను పాడి రైతులకు వివరించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారుల కు సూచించారు.

**కూలీల వేతనం రూ. 295కు తక్కువ కాకుండా చుడండి:** చెవుటూరు గ్రామ శివారులో అమృత్ సరోవర్ ట్యాంక్ (చెరువు) లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు.కూలీల వేతనం రూ. 295 కు తక్కువ కాకుండా వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. మేట్లు లీడర్లు గా పెత్తనం చేయకుండా కూలీలతో పాటు పనిలో భాగస్వాము లు కావాలని సూచించారు.పని ప్రదేశం వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించా లన్నారు.అలాగే వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలన్నారు. కూలీల కు పనులు కల్పించేందుకు వ్యక్తిగత, గ్రామాభివృద్ధి,సామాజిక పనులను గుర్తించాలని అధికారులను ఆదేశించా రు.ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవో లు ప్రతి వారం సమావేశాలు నిర్వహించాలన్నారు.అనంతరం గ్రామంలోని ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ను పరిశీలించారు.చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణపై దృష్టిపెట్టాలని, ఉత్పాదకతను పెంచేందుకు ఎంపీడీవో లు కృషిచేయాలన్నారు.సహజ సేంద్రియ ఎరువు తయారీ కార్యకలాపా లు సజావుగా సాగేలా చూడాలన్నారు. ఎక్కువ మంది ఔత్సాహిక రైతులను గుర్తించి, ఉద్యాన క్లస్టర్లను ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకం ఊతం తో సన్నచిన్నకారు రైతులకు పండ్ల తోట ల పెంపకం దిశగా ప్రోత్సహించాలని సూచించారు.రైతులకు అవసరమైన మొక్కలు దగ్గర్లోనే దొరికేలా చూడాలని, దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

**ఆపిల్ బేర్ (సీమరేగు)ను పరిశీలన :** ఏ.కొండూరు మండలంలోని రామచంద్రాపురంలో ఆపిల్ బేర్ (సీమరేగు) తోట ను పరిశీలించారు. తోటల్లో సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి సకాలంలో పోషకాలు ఇచ్చేలా రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల ని అధికారులను ఆదేశించారు.ఉద్యాన శాఖ అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించేలా చేయూతనందించాలని సూచించారు.తోటల్లో కూరగాయలు, చిరుధాన్యాలను అంతర పంటగా వేసుకునేలా, కలుపు సమస్య లేకుండా చూడాలన్నారు.ఉద్యాన పంట లకు స్థానిక మార్కెట్లను అభివృద్ధి చేయాలని, ఆదర్శ రైతులతో ఇతర రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ మిర్చి రైతులతో మాట్లాడి, ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఏర్పాటుచేసిన ఫామ్ పాండ్స్ ను పరిశీలించారు.కలెక్టర్ వెంట డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రాము,జి.కొండూరు ఎంపీడీవో బి.వి. రామకృష్ణ నాయక్,తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు,డ్వామా ఏపిడి జయచంద్ర గాంధీ, పంచాయతీరాజ్ శాఖ డిఈఈ సుధ, ఏఈ సాంబశివరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపి, ఉపాధి హామీ పథకం ఏపీవో ఎస్.మాధవరెడ్డి, మైలవరం ఏపీవో వెంకటేశ్వరరావు, ప్లాంటేషన్ మేనేజర్ ఉషారాణి, ప్లాంటేషన్ సూపర్వైజర్ ఎస్. కాంతయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి డి. రామకృష్ణ, జి కొండూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు, వీఆర్వో కృపానందం,అలాగే ఏ.కొండూరు మండలం పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డీవో కె.మాధురి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రమేష్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఉద్యాన తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## గాంధీజీకి నివాళులర్పించిన వీరస్వామిన్



**నందిగామ,జనవరి 30 (వార్తాప్రభ) :** మండలం కంచల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ గురువారం గాంధీ విగ్రహానికి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అహింసా మార్గంలో పోరాడి ఏ పదవి ఆశించకుండా దేశం కోసం అనేక రకాలుగా పోరాడిన మహానుభావుడు మహాత్మ జాతిపిత గాంధీజీ గారని, హిందూ, ముస్లిం ఐక్యత కోసం పోరాడిన మహానుభావుడు, మహెూన్నతమైన వ్యక్తి గాంధీజీ అని వీరాస్వామి పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కంచల గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపిన మహెూన్నతుడు జాతిపిత ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జనవరి 30 (వార్తాప్రభ) :** అహింస అనే అయుధంతో సూర్యుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాతకు దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహెూన్నతుడు మహాత్మా గాంధీ అని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బాపుజీ వర్ధంతిని పురస్కరించుకొని కాకానీ నగర్ కార్యాలయంలో పట్టణ పార్టీ, కూటమి నేతలతో కలసి జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి నవాళులు అర్పించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ సత్యాగ్రహం, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన సహనశీలి మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు.భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ జీవితాన్ని విడదీసి చూడలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్ళరేవు హై స్కూల్ కి స్పోర్ట్స్ డ్రెస్ బహుకరణ



**కృత్తివెన్ను,జనవరి 30 (వార్తాప్రభ) :** ఇటీవల పెడన నియోజకవర్గస్థాయిలో ఉన్నత పాఠశాలలకు నిర్వహించబడిన క్రీడలలో కృత్తివెన్ను మండలం రాళ్ళరేవు హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విషయం విదితమే అంతేకాదు గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో కూడా విశేషంగా రాణించిన ఘనత రాళ్ళరేవు హైస్కూల్ కు ఉన్నది ఈ నేపథ్యంలో క్రీడాకారులను ప్రోత్సహించే నిమిత్తం మల్లవోలు జవహర్ లాల్ మరియు బొర్రా నాగేశ్వరరావు ముందుకు వచ్చారు వీరు ఇరువురు కలిసి సుమారు 15 వేల రూపాయలు విలువ కలిగిన స్పోర్ట్స్ డ్రెస్ ను రాళ్ళరేవు హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు తమ ప్రియతమ నాయకుడు అయిన తెలుగుదేశం పార్టీ దివంగత నేత పెడన / మల్లేశ్వరం మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావు పేరు మీదుగా క్రీడాకారులకు బహుకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జి చంద్రమోహన్ ఎస్ఎంసి చైర్మన్ అరవ మోహనకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయులు పులిగడ్డ నాగరాజు వీరంకి శ్రీనివాసరావు యు మోహన్ రావు కొప్పాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## భారతమాత తలరాతను మార్చిన విధాత మన మహాత్మా గాంధీ

● ఆర్యవైశ్య ప్రముఖులు గోళ్ళ వెంకట గురునాధరావు



**విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) :** వందల సంవత్సరాల బానిస జీవితంలో నుండి స్వేచ్ఛను స్వాతంత్రాన్ని అందించిన మరపురాని మరువలేని మహెూన్నతుడు మన మహాత్మా గాంధీ అని ఆర్యవైశ్య ప్రముఖులు గొల్ల వెంకట గురునాధరావు అన్నారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ లో మహాత్మా గాంధీ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కిపోగు వీర వెంకటరావు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పగుట్ల శాంత భూషణం, గుడ్డల శ్రీనివాసరావు నారాయణ తదితరులు పాల్గొన్నారు. కేఎంఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో కళ్యాణ మండపం చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అను మోలు శివ బాజీ మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. 1948 జనవరి 30వ తేదీన బిర్లా హౌస్ వద్ద నా దూరం గాడ్సే అందరూ చూస్తుండగానే మహాత్ముడు పై కాల్పులు జరిపారని హే రామ్ అంటూ మహాత్మా గాంధీ ప్రాణాలకు 77వ మహాత్ముని వర్ధంతిగా మనం జరుపుకుంటున్నామని గాంధీ వర్ధంతి రోజున దేశం మొత్తం షాహిద్ దివస్ గా జరుపుకుంటుందని చెప్పారు . గాంధీ చేసిన పోరాటం ప్రపంచాన్ని అంతటిని ఆకర్షించిందని జాతి సమగ్రతను ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శవంతమైందని 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఘనత గాంధీజీదేనని చిన్న పరిశ్రమంలో స్వయం ఉపాధి సాధించడానికి మూలాలుగా గాంధీజీ భావించే వారిని మహాత్మా గాంధీ ప్రతిపాదించిన చిన్న మధ్య కుటీర పరిశ్రమలో భారతదేశ అభివృద్ధి కి దోహదం చేస్తాయని ఆయన ప్రతిపాదించడం జరిగింది అన్నారు.నాగు బండి విశ్వేశ్వర రావు సంతూర్ బాలు వనమా శ్రీనివాసరావు గంధం వెంకటేశ్వరరావు కుక్కడపు రాము నరసింహారావు మాస్టారు నాగు బండి సత్యనారాయణ అను మోలు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 30 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లె హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు నన్నే పాముల లోధార్ పాల్ అధ్యక్షతన గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి దండను వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సత్యము, అహింస అనే రెండు ఆయుధాల ద్వారా బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతదేశ నుంచి తరిమికొట్టడానికి భారతదేశ ప్రజలలో ఐకమత్యాన్ని సాధించి తద్వారా స్వతంత్రాన్ని అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని నేటి తరం విద్యార్థులందరూ గాంధీజీ జీవిత చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ అని ప్రతి ఒక్కరూ గాంధీ అడుగుజాడల్లో నడవాలని తద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలుపుతూ మహాత్మా గాంధీజి కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, దేవి, కే వెంకట కుమారి, జవ్వాది పద్మా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘనంగా నివాళులర్పించిన పెరికీడు గ్రామస్తులు



**హనుమాన్ జంక్షన్,జనవరి 30 (వార్తాప్రభ) :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బాపులపాడు మండలం పెరికీడు వంతెన దగ్గర మహాత్మా గాంధీ నిలువెత్తు విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి పాపారావు , కొత్తూరు ఆంజనేయులు, ముచ్చర్ల గిరిబాబు , జెట్టి ఏడుకొండలు, ఆరేపల్లి సుబ్బారావు, బందారు సత్యనారాయణ , గొట్టాపు ప్రవీణ్ కుమార్ , మజ్జి దీవ కుమార్ , బందారు లక్ష్మి ప్రసన్న, బందారు నాగ వెంకట వర ప్రసాద్, వేములకొండ నాగరాజు , లంక శివాజి తదితరులు మహాత్మునికి నివాళులర్పించారు.

## రేషన్ డీలరే బియ్యం అక్రమ రవాణాకు సరఫరా..!

● మధ్యాహ్న భోజనం పథకం బియ్యంకు వంట మనిషి టోకరా..!

● అధికారులకు ముడుపులు చెల్లించడం వల్లే తనిఖీలు శూన్యం..??



**కోడూరు, జనవరి 30 (వార్తాప్రభ) :** అక్రమ రేషన్ బియ్యం రవాణాకు స్వతంత్రపురం రేషన్ డీలర్, చామర్తి ప్రకాశరాయ జిల్లా పరిషత్ పాఠశాలలో వంట మనిషి బియ్యం సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించి వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం కోడూరు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అక్రమ బియ్యం రవాణా దారులను అదుపులోకి తీసుకుని వారిని విచారించగా, వారు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసింది, రేషన్ డీలర్, పాఠశాలలో పనిచేస్తున్న వంట మనిషి వద్దనేనని తెలపడంతో వారి ఇరువురిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. రేషన్ డీలర్లు బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతుంటే సంబంధిత సివిల్ సప్లై అధికారులు ఏమి చేస్తున్నారని..? మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు వండి పెట్టవలసిన బియ్యాన్ని వంట మనిషి టోకరా వేసి అక్రమంగా అమ్ముతుంటే తనిఖీలు చెయ్యవలసిన విద్యాశాఖ అధికారులు ఏమి చేస్తున్నారని..? వీరికి నెలవారి మామూలు భారీగా అందటం వల్లనే సరిగా తనిఖీలు నిర్వహించడం లేదని కోడూరు మండల ప్రజలు బాహటంగా చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం అక్రమ రేషన్ రవాణాపై ఉక్కు పాదం మోపి అక్రమ రవాణాను అరికట్టాలని చెబుతున్నప్పటికీ వారి ఆదేశాలను తుంగలో తొక్కుతున్న వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.?

## బాపులపాడు జడ్పీహెచ్ స్కూల్ సందర్శించిన ఉప విద్యాశాఖాధి కారిణి వై పద్మ రాణి



**హనుమాన్ జంక్షన్,జనవరి 30 (వార్తాప్రభ) :** కష్టం తో కాకుండా ఇష్టం తో ప్రణాళికా బద్ధం గా చదివితే నూరు శాతం ఫలితాలు సాధించ వచ్చని దాని కోసం మోడల్ ప్రశ్న పత్రాలు ప్రాక్టీస్ చేయాలని గుడివాడ డివిజన్ ఉప విద్యా శాఖాది కారిణి శ్రీ మతి వై పద్మా రాణి సూచించారు. బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు టి.వి నాగేశ్వరరావు ఉత్తమ ఫలితాలకు చేస్తున్న కృషిని వివరించారు. దస్తూరి లో మంచి ప్రతిభ కనబరుస్తున్న 6 వ తరగతి విద్యార్థులు వాణి, అభీదా లను ఆమె అభినందించారు. ఉపాధ్యాయుల కు తగిన సూచనలు చేశారు.

## ఎంపీపీ ఛాంబర్ లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**పెనుగంచిప్రోలు,జనవరి 30 (వార్తాప్రభ) :** జగన్మోహన్ రెడ్డి పాలనలో గాంధీ జీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం, స్థానిక స్వపరిపాలన లో విప్లవాత్మకమైన మార్పులు చేశారని పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కాపుడి గాంధీ అ న్నారు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఎంపీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన్న పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపూడి గాంధీ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జీ ఆశయాలకు అనుగుణంగా పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయం పనిచేస్తుందని అన్నారు. జగన్ మోహనరెడ్డి పాలనలో గ్రామ, వార్డు సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పాలన ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

## కంచికచర్ల లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**కంచికచర్ల,జనవరి 30 (వార్తాప్రభ) :** కంచికచర్ల మండల ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి సేన ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. స్థానిక పెద్ద బజారులోని మహాత్మా గాంధీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జల్లా శ్రీనివాసరావు, ఊటుకూరి కుమార్, పెరుమాళ్ యశ్వంత్ పూలదండలు వేశారు ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు జూలూరు విశ్వనాథం మాట్లాడుతూ సత్యం అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రం సంగ్రామాన్ని ముందుకు నడిపిన మహాత్ముడు మహాత్మా గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో తాడికొండ పవన్ గుండా దుర్గారావు గుండా నాగేశ్వరావు అత్తులూరి యాదగిరి నరసింహారావు కొరివి కృష్ణ, ఊటుకూరు మనోజ్, జవాజి సత్యం, పమిడిమర్రి సీతారామయ్య, మిరియాల నరసింహారావు, పురుషోత్తం తదితర ఆర్యవైశ్య సోదరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## అనసూయమ్మకు మాజీ ఎమ్మెల్యే నివాళి



**కోడూరు,జనవరి 30 (వార్తాప్రభ) :** ఉల్లిపాలెం పిఏసిఎస్ మాజీ చైర్మన్ కటకం కుటుంబరావు మాతృమూర్తి అనసూయమ్మ (90) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు అనసూయమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమానులు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**పెనుగంచిప్రోలు,జనవరి 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు కెవి ఆర్ స్కూల్ నందు శనివారం నాడు ఓటర్ల దినోత్సవం సందర్భంగా జరిగిన వివిధ ప్రతిభా పాటవ పోటీలలో విజేతలకు గురువారం నాడు బహుమతులు అందజేశారు. స్థానిక కె వి ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు కె జలజ, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి గాంధీజీ చేపట్టిన కార్యక్రమాలు, ఆయన సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ విధి విధానాల గురించి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్ కుమార్, వేగినేటి రమణ, ముక్కా సత్యనారాయణ, బి.సుబ్బారావు, డి.దానయ్య, చాట్ల,నిరంజన్, పసుపులేటి వెంకటేశ్వరరావు, ప్రభుదాస్, రాము మాస్టారు, జిలానీ,మోహనరావు, నాగరాజు , ప్రసాద్, బాబూప్రసాద్, కాంత, సుమలత, భారతి, స్వాతిశిల్ప తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ప్రభుత్వాసుపత్రి 10 సిమెంట్ బెంచీల వితరణ



**గన్నవరం,జనవరి 30 (వార్తాప్రభ) :** గన్నవరం ప్రభుత్వాసుపత్రికి "మానవతా" స్వచ్ఛంధ సంస్థ 10 సిమెంట్ బెంచీలను వితరణ చేసింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యములో సంస్థ స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు మడుపల్లి బాల కృష్ణ మూర్తి, కర్రా వరప్రసాదరావులు వీటిని ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్లు దేవినేని సులోచనా రాణి, బి. నాగప్రసాద్, రాష్ట్ర వాక్సిన్ కేంద్ర అధికారి దేవానంద్, ప్రధాన వైద్యాధికారి సారమ్మలకు గురువారంనాడు అప్పగించారు. వీటి విలువ రూ.40 వేలు. కుర్చీలను మడుపల్లి బాలకృష్ణ మూర్తి, మోటమర్రి శేఖర్, ముక్కామల సుబ్బారావు, కర్రా వర ప్రసాదరావు, పొట్లూరి రామకృష్ణారావు, వీసం ప్రసాదరావు, పలగాని శివాజీ, దోనవల్లి నాగేశ్వరరావులు వితరణ చేసారు. ఈ బెంచీలు.. ఆసుపత్రికి వచ్చే వ్యాధిగ్రస్తులకు, వారి సహాయకులకు ఎంతగానో ఉపకరిస్తాయని, వీటిని అందించిన మానవతా స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంస్థ సభ్యులు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పువ్వుల ఆదినారాయణ, మద్ది రాధిక, సయ్యద్ లాల్, నూతక్కి రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సాధనలో అగ్రగణ్యుడు మహాత్మా గాంధీ



**కోడూరు, జనవరి 30 (వార్తాప్రభ) :** బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కోసం, స్వాతంత్రం సాధన కోసం కృషి చేసిన నాయకుల్లో అగ్రగణ్యుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని తూర్పు కృష్ణ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కోడూరు ప్రధాన సెంటర్లో ఆయన విగ్రహానికి స్థానిక జనసేన పార్టీ నేతలతో కలిపి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటి చెప్పిన మహానుభావుడు గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య తో పాటు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

